నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

శుక్రవారం సెప్టెంబర్ 13, 2024

సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

నవతెలంగాణ -నర్సంపేట

సీపీఐ (ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి దేశానికి, కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య సమ్మయ్య కొరబోయిన కుమార స్వామి అన్నారు. గురువారం సీతారాం ఏచూరి మృతి పట్ల సీపీఐ (ఎం) వరంగల్ రోడ్డు కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం సీపీఐ (ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన సంతాప సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీతారాం ఏచూరి బాల్య దశ నుంచి అభ్యుదయ భావాలను పునికి పుచ్చుకొని పెరిగిన వ్యక్తి అని తెలిపారు. మార్క్సిస్టు భావజాలానికి బద్ధుడై పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎదిగిన వ్యక్తి అని కొనియాడారు. తన జీవితకాలంలో అనేక పోరాటాలను ముందుండి నడిపిన వ్యక్తి అని తెలిపారు. ఆయన కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర వేసుకున్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారని తెలిపారు. ఏచూరి పార్లమెంటులో నిర్వహించిన పాత్ర, దేశంలో క్లిష్ట రాజకీయ పరిస్థితులు నెలకొన్న సమయంలో ఆయన పాత్ర కీలకంగా ఉండేదని గుర్తు చేశారు. సీతారాం ఏచూరి మరణం భారతదేశ ప్రజానీకానికి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకూబ్‌రెడ్డి, సీపీఐ (ఎం) నాయకులు శ్రీనివాస్ రెడ్డి,బుర్రి ఆంజనేయులు అనంతగిరి రవి, గడ్డమీద బాలకష్ణ కందికొండ రాజు హన్మకొండ సంజీవ, కాంగ్రెస్ నాయకులు పేరం బాబురావు, నాయకులు దాసరి నరేష్ తోటకూరి రాజేష్ వజ్జంతి విజయ, బిట్ర స్వప్న నాగమణి, రుద్రారపు లక్ష్మి కలకోట అనిల్ లక్ష్మి యాక లక్ష్మి ఇంద్ర వెంకన్న ప్రభు పాల్గొన్నారు.



జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో
ఆర్‌డీఎఫ్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పర్వతగిరి

హనుమకొండ జెఎన్ఎస్ స్టేడియంలో మంగళవారం జరిగిన వరంగల్ జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో మండలంలోని ఆర్డీఎఫ్ రోళ్లకల్ పాఠశాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలో బాలికల అండర్ 12విభాగంలో ఏడో తరగతికి చెందిన ఎస్.కె హైమన్ లాంగ్ జంప్‌లో గోల్డ్ మెడల్, రన్నింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు. పలువురు విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. వీరందరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాషబోయిన రాములు గురువారం అభినందించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ హెడ్మాస్టర్ ఈ రమేష్, ఇంచార్జ్ బాలరాజు, పిఈటిలు సురేష్, సునీల్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.



ఏచూరి లేకపోవడం కమ్యూనిస్టులకు తీరని లోటు

సీపీఐ (ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య

నవతెలంగాణ-వరంగల్

సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి చెందడం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య అన్నారు. సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి మృతి పట్ల వరంగల్ జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాకు ఏచూరికి చాలా అనుబంధం ఉందన్నారు. గుడిసెల పోరాటంలో జక్కలొద్దికి వచ్చి వారికి మనోధైర్యం ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. అజామ్ జాహి మిల్ గ్రౌండ్‌లో బస్సు యాత్ర సందర్భంగా వచ్చారని ఆయన సేవలను నెమరువేసుకున్నారు.



సీతారాం ఏచూరి మృతితో వరంగల్‌లో విషాదం..



ఉమ్మడి వరంగల్‌తో 'ఏచూరి'కి విడతీయరాని బంధం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గురువారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. ఏచూరికి ఉమ్మడి వరంగల్ జిల్లాతో విడతీయరాని అనుబంధముంది. సీతారాం ఏచూరి 2003నుండి తాజాగా 2023వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు సందర్భాల్లో సందర్శించారు. సీపీఐ(ఎం) నిర్వహించిన భూపోరాటాలలో పాల్గొని నిరుపేదలకు సంఘీభావం ప్రకటించడమే కాకుండా పలు సదస్సుల్లో పాల్గొనివిద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. 2015నుండి ఇప్పటి వరకు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన సీతారాం ఏచూరి 1974లో స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ)లో చేరి విద్యార్థి రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. 1975లో సీపీఐ(ఎం) పార్టీ సభ్యుడిగా చేరారు. 1977లో జెఎన్‌యు స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా మూడుసార్లు ఎన్నికయ్యారు. 1984లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1992లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా, 2015 నుండి ఇప్పటి వరకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతితో ఉమ్మడి వరంగల్‌లో విషాదం నెలకొంది. ఆయన పాల్గొన్న పలు కార్యక్రమాలను వామపక్షవాదులు, మేధావులు గుర్తుచేసుకుంటున్నారు.

2003లో కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2004లో వరంగల్ జిల్లాలో నిర్వహించిన సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు సీతారాం ఏచూరి హాజరై ప్రసంగించారు. హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ, పబ్లిక్‌గార్డెన్‌లలో నిర్వహించిన పలు సదస్సుల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏచూరి సదస్సులకు కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ 'నిట్' ప్రొఫెసర్లు విధిగా హాజరయ్యేవారు. 2022 జూలై 25న హన్మకొండ జిల్లా కాజీపేట బాలవికాసలో నిర్వహించిన పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాల్లో పాల్గొన్నారు. 2023 మార్చి 23వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన భూపోరాటాలలో భాగంగా వరంగల్ ఆజాంజాహి మిల్లు మైదానంలో జరిగిన బహిరంగసభలో ఏచూరి పాల్గొని ప్రసంగించారు. వరంగల్ జక్కలొద్దిలో జరిగిన భూపోరాట కేంద్రంలో నిరుపేదలకు మద్దతు ప్రకటించారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయంలో లౌకికవాదంపై జరిగిన సదస్సులో ప్రసంగించారు. భూపోరాటాలను జాతీయస్థాయిలో చర్చనీయాంశంగా మార్చారు. నాటి సీఎం కేసీఆర్‌కు సీతారాం ఏచూరి ప్రత్యేకంగా లేఖ రాసి నిరుపేదలు వేసుకున్న గుడిసెలను తొలగించవద్దని, వారందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. సీతారాం ఏచూరి మృతితో ఆయనతో జిల్లాకు ఉన్న అనుబంధాన్ని మేధావులు, వామపక్ష వాదులు నెమరువేసుకుంటున్నారు.

సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో సీతారాం ఏచూరి మృతికి సంతాప సూచకంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఐ(ఎం) అఖిల భారత కార్యదర్శిగా, పోలిట్ బ్యూరో సభ్యునిగా, 1970 నుంచి నేటి వరకు వరకు పార్టీలో విద్యార్థి దశ నుండి పని చేస్తూ ఢిల్లీలోని జేఎన్టీయూ యూనివర్సిటీలో అధ్యక్షునిగా చేసి దేశవ్యాప్తంగా అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించారని కొనియాడారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తూ మృతి చెందడం బాధాకరమన్నారు. ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పొదిలి చిట్టిబాబు, గొంది రాజేష్, గ్రామ కమిటీ సెక్రటరీ నాగరాజు కడారి, గ్రామ నాయకులు ఉపేంద్రచారి, ఐలయ్య, సోమవల్లారెడ్డి, ఇట్టబోయిన రమేష్, పల్లెప రాజు, కందుల రాజేశ్వరి, బత్తిని సీత, రాజేశ్వరి, యానాల ధర్మారెడ్డి, రెడ్డి పురుషోత్తంరెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, సప్పిడి యాదిరెడ్డి పాల్గొన్నారు.




35ఎకరాలు కబ్జా



చిన్నవడ్డేపల్లి చెరువులో దురాక్రమణలు
యధేచ్ఛగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలోనే అక్రమ నిర్మాణాలు





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువులో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు వెలిసినా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రతి ఏడాది కురుస్తున్న భారీ వర్షాలకు కాశిబుగ్గ శాంతినగర్, పద్మానగర్, దేవినగర్, వీవర్స్‌కాలనీ, జయశంకర్‌కాలనీలకు వరద ముంపు తప్పడం లేదు. మున్సిపల్ అధికారులు, నీటిపారుదల శాఖాధికారుల నిర్లక్ష్యంతో చెరువే కబ్జా అయ్యే దుస్థితి దాపురించింది. చిన్నవడ్డేపల్లి చెరువు మొత్తం విస్తీర్ణం 70.74 ఎకరాలు. కాగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లను కలిపితే సుమారు 100 ఎకరాలుంటుంది. ఇందులో ఇప్పటికే 35ఎకరాలు కబ్జా అయింది. ఇందులో అక్రమ నిర్మాణాలు వెలిశాయి. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో అపార్ట్‌మెంట్‌లు, నివాస గృహాలు, బంగాళాలు, మసీదుల నిర్మాణం జరిగింది. చిన్నవడ్డేపల్లి చెరువు కట్ట దిగువన బఫర్‌జోన్‌లోనే పెద్ద సంఖ్యలో అక్రమ నిర్మాణాలు వెలిశాయి. గురువారం 'నవతెలంగాణ' చిన్నవడ్డేపల్లి చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో వెలసిన అక్రమ నిర్మాణాలను పరిశీలించింది.

ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో వెలసిన కాలనీలు

చిన్నవడ్డేపల్లి చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్), బఫర్‌జోన్‌లలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చేశారు. మురుగు నీటిని నివారించే యత్నంలో భాగంగా అధికారులు చెరువు ఎగువన వరదకట్టను నిర్మించడంతో ఆక్రమణదారులకు వెసులుబాటునిచ్చినట్టయింది. దీంతో ఎకరాలకెకరాల దురాక్రమణ జరిగింది. చెరువు కట్టకు దిగువన చెరువు విస్తీర్ణాన్ని బట్టి బఫర్‌జోన్‌ను నిర్ణయిస్తారు. ఈ చెరువుకు 50అడుగుల బఫర్‌జోన్ వుంటుంది. ఈ బఫర్‌జోన్ పరిధిలోనే దేశాయిపేటకు వెళ్లే రహదారికి కుడివైపున అక్రమ నిర్మాణాలు చోటు చేసుకోవడం గమనార్హం. ఈ ఇండ్ల నిర్మాణానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు అనుమతులు ఇవ్వడంతో పాటు ఇంటి నెంబర్లు జారీ చేయడం తెర వెనుక భారీ అవినీతి జరిగిందనడానికి నిదర్శనంగా పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారుల అలసత్వం, అవినీతే చెరువులు కబ్జా కావడానికి ప్రధాన కారణంగా నగరవాసులు ఆరోపిస్తున్నారు. వరంగల్ కాశిబుగ్గలోని శాంతి నగర్ కాలనీ సగం కుటుంబాలు చిన్నవడ్డేపల్లి చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోనే అక్రమంగా ఇండ్లను నిర్మించుకోవడం తెలి సిందే. పద్మానగర్, వీవర్స్ కాల నీలు ఎఫ్‌టీఎల్‌లోనే వున్నాయి. వరంగల్ దేశాయిపేట శివారులోని వీవర్స్‌కాలనీలో ఏకంగా భారీ అపార్ట్‌మెంట్‌నే నిర్మించారు. రెండు భారీ ప్రార్థనా మందిరాలను ఇందులోనే నిర్మించారు.

> **ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో భారీ నిర్మాణాలు**
>
> చిన్నవడ్డేపల్లి చెరువు పోచమ్మ మైదాన్-దేశాయిపేటకు కుడివైపు నుండి వరంగల్ కాశిబుగ్గ-ఎనుమాముల మార్కెట్ రోడ్డు మధ్యన విస్తరించి వుంది. ఇటు చెరువు కట్టకు దిగువన బఫర్‌జోన్‌లో భారీ నివాస గృహాలను నిర్మించగా, అటు శాంతినగర్‌లో సగం కాలనీ ఈ చెరువులోనే నిర్మితమై వుంది. కాశిబుగ్గ-ఎనుమాముల రహదారికి ఎడమవైపున చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోనే శ్మశానవాటిక నిర్మాణంతో పలు భవంతులను నిర్మించుకోవడం గమనార్హం. చెరువులో 4-5అంతస్తుల ఇండ్లను నిర్మించిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో వీవర్స్‌కాలనీలో 5అంతస్తుల్లో భారీ అపార్ట్‌మెంట్‌ను సీకేఎం కాలేజీ-ఎనుమాముల మార్కెట్ రహదారికి నిర్మించారు.

నేతలు

చిన్నవడ్డేపల్లి చెరువులో అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు నీటిపారుదల శాఖాధికారులు కూల్చి వేయడానికి ప్రయత్నిస్తే బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యే జోక్యం చేసుకొని అధికారులను బెదిరించినట్లు విమర్శలున్నాయి. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే అనుచరులు ఇష్టారాజ్యంగా చిన్నవడ్డేపల్లి చెరువు, కోట చెరువులను దురాక్రమణ చేశారన్న ఆరోపణలున్నాయి. తన అనుచరులకు అభయమిస్తూ పోలీసుల సైతం పలు సందర్భాల్లో అడ్డుకున్నారన్న ప్రచారం వుంది.

75 చెరువులపై డ్రోన్ సహాయంతో సర్వే

తాజాగా హైకోర్టు ఆదేశాలతో కదిలిన యంత్రాంగం గ్రేటర్ వరంగల్ నగరంలోని వరంగల్, హన్మకొండ, ఖిలావరంగల్ మండలాల్లోని 75చెరువులపై డ్రోన్ సహాయంతో సర్వే చేసి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లను నిర్ణయించడానికి రంగం సిద్ధం చేశారు. సర్వే పూర్తి చేసి నివేదికను ఇవ్వడానికి మూడు నెలలు పట్టే అవకాశమున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

నామినేషన్ టెండర్‌పై సందేహాలు

నగరంలో చెరువులపై సర్వే నిర్వహించడానికి ఓపెన్ టెండర్‌ను పిలవాల్సిన నీటిపారుదల శాఖాధికారులు నామినేషన్‌పై ఒక కాంట్రాక్టర్‌కు ఇవ్వడానికి నిర్ణయించినట్లు తెలుస్తుంది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నామినేషన్‌పై కాకుండా ఈ సర్వే పనులను ఓపెన్ టెండర్‌ను పిలిచి పనులు అప్పగించాలని పలువురు కోరుతున్నారు.





ఏచూరి సీతారాంకు ఉద్యమ జోహార్లు

సీపీఐ(ఎం) నాయకులు ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-వరంగల్

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాంకు ఉద్యమ జోహార్లు అర్పిస్తున్నామని సీపీఐ(ఎం) నాయకులు ముఖ్య రామస్వామి అన్నారు.కరీమాబాద్ సీపీఐ(ఎం) ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి పూల మాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ స్వామి మాట్లాడుతూ ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గుణాల ప్రభాకర్, అప్పాజీ వాణి, సాజియా, ఎండి ఇస్మాయిల్, యాకూపాషా, అంకటి శ్యాము, ఉపేందర్, రాఘవరెడ్డి, రతన్‌గౌడ్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.



ఏచూరి మరణం భారత విప్లవోద్యమాలకు తీరని లోటు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారం బాబు

నవతెలంగాణ-వరంగల్

రామన్నపేట భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి సీతారామ ఏచూరి మరణం భారత విప్లవ ఉద్యమాలకు తీరని లోటు అని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారబాబు అన్నారు. గురువారం ఢిల్లీలో అనారోగ్యంతో మరణించిన వార్త తెలిసిన వెంటనే రామన్నపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో. రఘునాథ కాలనీ సీపీఐ (ఎం) కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా పార్టీ శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు పాల్గొని పెద్ద ఎత్తున జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు అరూరి కుమార్, శాఖ కార్యదర్శి కొల్లోజు రమేష్ దామర శ్రీనివాసు, కందుకూరి రమేష్, బోయపల్లి గాలయ్య, పులిమాటి శివ, దుప్పటి బాబు, చరమందచారి కుమార్, సంపత్, ఇనుముల కిరణ్, రవి, ఎలిషా, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



ఏచూరి మరణం తీరని లోటు

ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-వరంగల్

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సీతారాం మరణించడం అత్యంత బాధాకరం అని జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



సైద్ధాంతిక బండాగారం ఏచూరి

సీఐటీయూ అధ్యక్షులు మాలోతు సాగర్

నవతెలంగాణ-వరంగల్

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సైద్ధాంతిక బండాగారమని సీఐటీయూ అధ్యక్షులు మాలోతు సాగర్ అన్నారు. ఏచూరికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ 2005లో ఏచూరి వరంగల్ కు రాష్ట్ర మహాసభలకు వచ్చాడని తెలిపారు. వరంగల్‌తో ఏచూరికి చాలా అనుబంధం ఉందన్నారు. భారతదేశ రాజకీయాల్లో ఏచూరి పాత్ర అమోఘమైనదని, వరంగల్‌కు చేదోడువాదోడుగా ఉంటూ ప్రజా పోరాటంలో ఏచూరి పూర్తి మద్దతు ఇచ్చేదని గుర్తు చేసుకున్నారు.



ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు

మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-తాడ్వాయి

సీతారాం ఏచూరి మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇన్‌చార్జి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని నాగజ్యోతి అన్నారు. ఏచూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని ఆర్థికవేత్తగా సామాజిక కార్యకర్తగా ఆయన లేని లోటు పూడ్చలేనిదని అన్నారు.





అర్హులందరికీ 'గృహజ్యోతి' వర్తించేలా చర్యలు చేపట్టాలి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

అర్హులందరికీ గృహజ్యోతి పథకం వర్తింపజేయడానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎన్పీడీసీఎల్ ఇంజనీరింగ్ అధికారులతో విద్యుత్ సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీపీఎల్ పరిధిలోని తెల్లరేషన్ కార్డు కలిగి విద్యుత్ మీటర్లు లేని గృహవాసులు రూ.938 చెల్లించిన వారికి మీటర్ నెంబర్ తెలియజేసి గృహజ్యోతి వర్తింపజేయాలన్నారు. వివిధ మండలాల పరిధిలో ఓవర్ లోడ్ ట్రాన్సఫర్మర్‌ల వద్ద కొత్త ట్రాన్సఫర్మ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. సూజ్ వైర్లు ఉన్న ప్రదేశంలో మిడిల్ ఫోల్స్ వేయాలని, గృహాలలో విద్యుత్ స్థంభాలు దూరంగా ఉండి సరఫరాలో అవంతరాలు ఎదురైతున్న గ్రామాలలో వైర్లు అమర్చాలన్నారు. ఇండ్లపై నుంచి వెళ్లిన విద్యుత్ లైన్‌లను తొలగించి ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రత్యమ్నా లైన్‌ను ఏర్పాటు చేయాలని, నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా ఎలాంటి అవంతరాలు ఎదురుకాకుండా ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ డీఈ ఆర్.శ్రీధర్, ఏడీఏ బీ.లక్షణ్, నెక్కొండ ఏడీఏ మల్లేశం, టౌన్ ఏఈ పీ.శ్రీధర్, బీ.రామకృష్ణ, పీ.రాజు, ఎస్.రాంమూర్తి, బీ.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం మంజూరు
త్వరలో ప్రతి తండాకు రోడ్డు కనెక్టివిటీ రహదారుల నిర్మాణం
అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న సీఎం రేవంత్‌రెడ్డి
పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు



రాష్ట్రంలోని కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చడానికి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు మహిళలు 17రకాల వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్‌లతో కలిసి ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలోని ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఎస్‌హెచ్‌జి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మి మిల్క్ పార్లర్, కోమలి డిజిటల్ స్టూడియో బుక్ స్టాల్ జిరాక్స్ ఇంటర్నెట్ సెట్ సెంటర్, సునిత ఎంబ్రాయిడరీ వర్క్స్, సారీ సెంటర్, శ్రీ వెంకటేశ్వర కిరాణం జనరల్ స్టోర్‌లను ప్రారంభించారు. రాంసింగ్ తండాలో రూ.కోటి10లక్షలలో, శివ తండాలో రూ.కోటి20 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్లు, జాకారం గ్రామంలో 28.25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన డైరీ ఫామ్‌ను ప్రారంభించారు. అనంతరం జాకరం గ్రామంలో 28.25 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన పాల శీతలీకరణ కేంద్రం భవనాన్ని, ములుగు కేంద్రంలో రూ.6కోట్ల అంచనాతో ములుగు-బుద్దారం 4వరుసల రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారు. ములుగు మండలం పులిగుండం గ్రామంలో పులి గుండం నుండి చింతకుంట వరకు రూ.70లక్షలతో నిర్మించిన బిటి రోడ్డును, జంగాలపల్లి-అంకన్న గూడెం రహదారి వెడల్పు చేయుట పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి క్యాంట్లను మహిళా సంఘాల వారు ఏర్పాటు చేయడం కోసం రుణాలు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో 20ఎకరాల స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి మహిళలు ఒక అప్పగించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను తీసుకుంటున్న మహిళలు సకాలంలో అప్పు చెల్లించాలని, తిరిగి పెద్ద మొత్తంలో అప్పు కోరిన మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ములుగు జిల్లాలో చాలా వేగంగా అభివద్ధి చెందుతుందని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ కూడా తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలో ఇప్పటికే గిరిజన యూనివర్సిటీ తరగతుల ప్రారంభం, మెడికల్ కళాశాల తరగతుల ప్రారంభం జరిగిందని, రానున్న రోజుల్లో నర్సింగ్ కళాశాల సైతం ఏర్పాటు కాబోతుందని అన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్పను 100కోట్ల రూపాయలతో అభివద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని, రామప్ప సరస్సు మధ్యలో ఐలాండ్ ఏర్పాటు చేసి పర్యాటకులు ఆకట్టుకునే విధంగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి, పంచాయితి రాజ్ ఈఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమన్వయంతో పనులను పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలో జిల్లా పరిషత్, మండల పరిషత్ లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు సమన్వయంతో సకాలంలో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జెడ్పీ ప్రత్యేకాధికారి పి.ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండలోని జిల్లా పరిషత్ హాలులో వివిధ అభివద్ధి పనులకు సంబంధించి ఎంపీడీవోలు, సూపరింటెండెంట్లు, జిల్లా పరిషత్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 58 అభివృద్ధి పనులకు సంబంధించి రూ. 1.31కోట్ల నిధులను కేటాయించినట్లు తెలిపారు. తాగునీరు, పారిశుధ్య నిర్వహణలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు అదనపు వనరులు సమకూర్చుకోవడానికి ఉన్న మార్గాలను ఆలోచించాలని అన్నారు. జిల్లాపరిషత్ ఆవరణలో ఉన్న భవనానికి మరమ్మతులు చేయించి సీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్ ను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

మండల, జిల్లా పరిషత్తులలో ఆయా అభివద్ధి పనులకు సంబంధించిన వివరాలతో పాటు జిల్లా పరిషత్ కు, మండలాలకు సంబంధిత సాధారణ నిధుల గురించిన వివరాలను, అధికారులు సిబ్బందికి సంబంధించిన వివరాలు, అధికారులు సిబ్బందికి సంబంధించిన జీపిఎఫ్ వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, డిప్యూటీ సీఈవో రవి, ఎంపీడీవోలు, సూపరింటెండెంట్లు, జిల్లా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.



కందులబండ గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య

నవతెలంగాణ-సుబేదారి

కందులబండ గుడిసెవాసులకు పట్టాలుఇవ్వాలని సీపీఐ(ఎం) శాఖ మహాసభల్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య అన్నారు. గురువారం న్యూ శాయంపేట ప్రాంతంలోని కందుల బండ భూ పోరాట కేంద్రం వద్ద సిపిఎం పార్టీ ఏ,బిశాఖల మహాసభలు బచ్చు భాగ్యలక్ష్మి, జంపాల మురళి, విజయ్, మదనచారి అధ్యక్ష వర్గంగా జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చుక్కయ్య హాజరై మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఈ ప్రాంతంలో సర్వేనెంబర్ 579 గల ప్రభుత్వ భూమిలో ఇల్లు లేనటువంటి నిరుపేద పేద ప్రజలు చెరువులో ఉన్న భూమిలో మట్టి పోసుకొని గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం గతంలో ఆ గుడిసెలను నాలుగుసార్లు కూల్చి, కాల్చివేశారు. పేద ప్రజలు ఆస్తి నష్టం జరిగిందని, అయినా నిలువ నీడలేని పేద ప్రజలు తమ రెక్కల కష్టంతో మట్టి పోయించుకుని గుడిసెలు వేసుకుని జీవిస్తుండగా కొంతమంది న్యూ శాంపేటకు చెందిన భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై, దౌర్జన్యంగా పేదల గుడిసెలను కూల్చివేసి, ఆ భూమిని కబ్జా చేశారని అన్నారు. అట్టి ప్రభుత్వ భూమిని ప్రభుత్వం సర్వే చేయించి హద్దులు నిర్ణయించి, కబ్జాదారుల నుండి ఆ భూమిని రక్షించి నిలువ నీడ లేనటువంటి పేద ప్రజలకు, గుడిసె వాసులకు పట్టాలిచ్చి పక్కగృహాలు నిర్మించాలని అన్నారు.

న్యూ శాంపేట ప్రాంతంలోని పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఇల్లు లేని పేద ప్రజలకు పంచాలని, లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ ఇండ్లను పేదలకు పంచుతామని హెచ్చరించారు. ఈ మహాసభ ద్వారా ఎన్నికైన నూతన కమిటీ రాబోవు కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా, అధిక ధరలకు, డ్రైనేజీ, మంచినీరు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, పట్టాలు మొదలగు సమస్యలపై సర్వేలు చేసి పేదలందరిని సమీకరించి ఆర్థిక, సామాజిక అంతరాలు లేని సమ సమాజాన్ని స్థాపించాలని కోరారు. అనంతరం ఏ శాఖ కార్యదర్శిగా కలకోటి విమల, బి.శాఖ కార్యదర్శిగా మదన్ చారి ని,30 మందికమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, ఉమా, జస్వంత్, రాజేశ్వరి, విమల, భారతి, కోమల, అనుష పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు సిద్ధం చేయండి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-ఎస్వీవోస్ కాలనీ

గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని సంబంధిత అధికా రులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. గురువారం గణేష్ నిమజ్జన ప్రదేశాలైన కాజీపేట పరిధిలోని బంధంచెరువు, హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, హసన్‌పర్తిలోని పెద్ద చెరువులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్ దీపాలను, బ్యారీకేడింగ్ ను ఏర్పాటు చేయాలని, క్రేన్లు, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని, వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా అన్నిచర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా డిసిపి సలీమా, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సంస్కృతి అపార్ట్‌మెంట్‌లో ఘనంగా సన్మానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరంలోని విద్యారణ్యపురి సంస్కృతి అపార్ట్మెంట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు గురువారం అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ముక్య అతిథులుగా హాజరై సందర్శించి మట్టితో చేసిన విగ్రహాలకు పూజలు చేస్తున్న ప్రెసిడెంట్, సెక్రటరీ, గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిని ఘనంగా సన్మానించడం జరిగిం ది. మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం కోసంఅవేర్నెస్‌లోభాగంగాసంస్కృతి అపార్ట్మెంట్‌లోని ప్రెసిడెంట్ పెరుమల్ల శ్రీనివాస్‌గౌడ్, గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శంషాబాద్ తిరుపతి రావులను సన్మానించారు. ఈ కార్యక మంలో జిల్లా అపార్ట్మెంట్ అసోసియేషన్,సంస్కృతి అపార్ట్మెంట్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




అభివృద్ధి పనుల కోసం కలెక్టర్ స్థలపరిశీలన

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం పర్యటించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద సెంట్రల్ లైటింగ్ పనుల కోసం అధికారులతో మాట్లాడారు. బస్టాండ్ పరిసరాల్లో కలియ తిరిగారు. ఆర్టీసీ బస్టాండ్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆమెపేర్కొన్నారు. బస్టాండ్ సుందరీకరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎల్కతుర్తి నుంచి మడిపల్లి వరకు రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలను కుడా అధికారులు పరిశీలించారు. కుడా వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్టీసీ ఆర్ ఎం, ఆర్ డి ఓ, ఆర్టీసీ డి ఎం, కుడా ఉన్నతాధికారులు, ఎమ్మార్వో జగత్ సింగ్ ఇతర శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏచూరి మరణం వామపక్షాలకు తీరని లోటు







ఏచూరికి సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ నివాళులు



నవతెలంగాణ-నయీంనగర్

సీతారాం ఏచూరీ మరణం భారత దేశ్ రాజకీయాలకు, కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి అన్నారు. ఢిల్లీ లోని ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం రోజున తుదిశ్వస విడిచిన కామ్రేడ్ సీతారాం ఏచూరీ మరణ వార్తా విని పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. పార్టీ జిల్లా కార్యాలయం తో పాటు వివిధ ఏరియాలలో ఉన్నటువంటి పార్టీ జెండాలను అవతనం చేసారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి రాజకీయాలకు ఆకర్షి తుడై జేఎన్టీయూ లో అర్థశాస్త్రంలో గోల్డ్‌మెడల్ సాధించి, పిహెచ్‌డిని చేస్తున్న కాలంలో ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడి చదువుకు స్వస్తి పలికి కమ్యూనిస్ట్ ఉద్యమంలో నాటి నుండి నేటి వరకు అనేక స్థాయిలలో పని చేసి జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

రాజ్యసభలో 12 ఏళ్లపాటు ఉండి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశానికి సేవలందించిన గొప్ప నాయకుడు ఏచూరీ అని చక్రపాణి కొనియాడారు. నేపాల్‌లో మావోయిస్టులతో చర్చలు జరిపి ప్రచండ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడడానికి కీలక పాత్ర పోషించారు. అలాగే పార్టీ ఉద్యమానికి ఎనలేని సేవలు చేసారు. పార్టీలోని క్యాడర్ చైతన్యానికి, సమాజ పురోగమనానికి అనేక అంశాలపై పుస్తకాలూ విరివిగా వ్రాశారన్నారు. ఈ మధ్య కాలంలో హనుమకొండ, వరంగల్ జిల్లా లో జరిగిన భూపోరాటాలకు, రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా రాష్ట్రపార్టీ నిర్వహించిన జనచైతన్య యాత్ర ప్రారంభానికి, కాకతీయ యూనివర్సిటీ లో నిర్వహించిన సెమినార్ కి సీతారాం హాజరైనారు. ఇక్కడ జరిగే ఉద్యమాలకు తన తోడ్పాటును అందించారు. ఆయన ఆశయ సాధన కోసం ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, గొడుగు వెంకట్, కాడబోయిన లింగయ్య, జిల్లా నాయకులు వాంకుడోతు వీరన్న, మంద సంపత్, యు.నాగేశ్వరరావు, టి.సీతారాం, కుక్కమూడి రవీందర్, కే.కుమార స్వామి, వల్లెపు రాజు, నోముల కిషోర్, కారుఉపేందర్, మంద మల్లేశం, స్టాలిన్, ఎం.రమాదేవి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మరణం కార్మిక వర్గానికి తీరని లోటు

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్

హనుమకొండ చౌరస్తా : సీతారాం ఏచూరి మరణం కార్మిక వర్గానికి తీరని లోటు దోపిడీ రహిత సమాజం కోసం సమ సమాజ నిర్మాణం కోసం ఆయన విశేషమైన కషి చేశారనిసీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మార్క్సిజం పట్ల అపారమైన పట్టున్న గొప్ప సైద్ధాంతిక వేత్త ఏచూరి మతోన్మాదాన్ని అన్ని సందర్భాలలో చీల్చి చెండాడి, భారత రాజకీయాలలో ప్రజల మధ్య ఐక్యతను, భారత రాజ్యాంగాన్ని రక్షించడంలో విశేషమైన కృషిచేయడమే కాక, ఆర్థిక విధానాలకు, మతోన్మా దానికి ఉన్నలంకెని గుట్టువిప్పి చెప్పిన గొప్ప నాయకుడు, బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా ఏర్పాటు అయిన ఇండియా వేదిక ఏర్పాటులో కీలక పాత్రను పోషించారు. వామపక్షాల ఐక్యతకు విశేషమైన కృషి చేశారు.పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం సోషలిస్టు వ్యవస్థ మాత్రమేనని తుది శ్వాస విడిచే వరకూ మనసా, వాచా, కర్మణా అలుపెరుగని సైద్ధాంతిక పోరాటం చేసిన మార్క్సిస్టు పార్టీలో అగ్ర నాయకులు మొదలుకొని సాధారణ కార్యకర్తలకు ఆప్యాయంగా పలకరించే స్వభావం కలిగిన వ్యక్తిత్వం ఆయనది అన్నారు.

సీతారాం ఏచూరి మృతి పట్ల సిపిఐ సంతాపం

హనుమకొండ చౌరస్తా : సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆకస్మిక మృతి పట్ల సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళపల్లి శ్రీనివాస్ రావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం తెలిపారు. సీతారాం ఏచూరి మృతి దేశం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు అని, వామపక్షాల బలోపేతానికి ఆయన విశేషకృషి చేశారని పేర్కొన్నారు. ఆయన మతితో కమ్యూనిస్టు శ్రేణులు దిగ్భ్రాంతికి గురయ్యారని, ఆయన లోటు పూడ్చలేనిదని తెలిపారు.

సీతారాం ఏచూరి మృతి తీరని లోటు

సీపీఐ(ఎం) ఐనవోలు మండల కార్యదర్శి లింగయ్య

ఐనవోలు : సీపీఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మతి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు అని సిపిఎం పార్టీ ఐనవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. కామ్రేడ్ ఏచూరి విద్యార్థి దశ ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శిగా ఆ తర్వాత సిపిఎం పార్టీ గా రాజ్యసభ సభ్యునిగా, సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక పదవి బాధ్యతలు చేపట్టి ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అనిఅన్నారు.

ఏచూరి మృతి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి, వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని లింగయ్య అన్నారు.

ప్రజా ఉద్యమాలకు తీరని లోటు : డి.తిరుపతి

పరకాల: ప్రజా సమస్యలపై జీవితాంతం పోరాటం చేసిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకే తీరని లోటు అని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి అన్నారు. పరకాల అమరధామంలో ఏచూరి చిత్రపటానికి పరకాల జేఏసీ చైర్మన్ సిరికొండ శ్రీనివాసచారి, కన్వీనర్ ఎడ్ల సుధాకర్, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే విద్యారంగ పరిరక్షణ కోసం సమాజ మార్పు కోసం, పోరాటాలు చేసిన ఆయన, దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేశాడన్నారు.దేశ రక్షణ, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం జీవితాంతం కృషిచేసిన ఏచూరి జీవితం ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్, ప్రజాసంఘాల నాయకులు మాటూరు సతీష్, రాజు, అనిల్, కుమార్, లు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతిపట్ల మంత్రి సురేఖ దిగ్భ్రాంతి




ఎస్వీవోస్ కాలనీ : సీపీఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండాసురేఖ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకుడి నుంచి కమ్యూనిస్టు యోధుడిగా ఎదిగిన సీతారం ఏచూరి మరణం రాజకీయరంగానికి తీరని లోటు అని మంత్రి అన్నారు. విద్యార్థి నాయకుడిగా, రచయితగా, సామాజిక వేత్తగా, రాజకీయ నాయకుడిగా తనదైన ముద్రను సీతారం ఏచూరి ప్రదర్శించారని మంత్రి సురేఖ కొనియాడారు.

తాను నమ్మిన సిద్ధాంతాలకు జీవితాంతం కట్టుబడిన నాయకునిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి సురేఖ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సీతారాం ఏచూరి మరణం బాధాకరం :

ఎమ్మెల్యే నాగరాజు



నయీంనగర్ : ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు రాజ్యసభ మాజీ సభ్యుడు సీపీఎం జనరల్ సెక్రటరీ, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ సీతారాం ఏచూరి మరణం బాధాకరమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. జీవితకాలం కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి పేదల పక్షాన దేశస్థాయిలో గళం వినిపించిన వ్యక్తి ఏచూరి, దేశ రాజకీయాల్లోఆయన లేని లోటు తీర్చలేనిది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తునన్నారు.



అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-సుబేదారి

31వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజా పాలనలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల వద్దకే వెళ్లి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించేం దుకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి సుమారు 2 కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి గారు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. శాయంపేట అభివృద్ధికి సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది త్వరలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు టెండర్లను పిలవడానికి సిద్ధంగా ఉన్నాం రోడ్డు వెడల్పు కార్యక్రమంలో స్థానిక ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని అందరి సమిష్టి కృషితో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక ప్రజలకు పిలుపు నిచ్చారు. రోడ్డు పోతున్న ఇండ్లకు ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినారు. సుర్జీత్ నగర్ ను అభివృద్ధి చేస్తానని రాజేందర్ రెడ్డి తెలిపారు. అలాగే రూ1,68500లు సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేందర్ ,మాజీ కార్పొరేటర్లు మోహన్ రావు ,శివశంకర్ , సీనియర్ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మెడికవర్ హాస్పిటల్‌లో అరుదైన చికిత్స

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన నల్లా రాజేంజర్ అనే వ్యక్తి తీవ్రమైన తలనొప్పి, జ్వరము, వణుక, పక్షవాతంకి సంబందించిన లక్షణాలతో మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగానికి రావడం జరిగింది. న్యూరాలజిస్ట్ డాక్టర్ అనిరుధ్ దేశ్ పాండే , డాక్టర్ సంజయ్ కరీంవార్ ఇంటర్వెన్షనల్ న్యూరాలజిస్ట్ ఆధ్వర్యంలో వెంటనే మెదడుకి మెడ రక్తనాళానికి ఎం ఆర్ ఐ పరీక్ష నిర్వహించడం జరిగింది. వెంటనే అతనికి కరొటెడ్ ధమని ఆర్టరీ సెట్టింగ్ ద్వారా రక్త సరఫరా పునరావతం అయ్యేలాగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం హన్మకొండ మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ అనిరుధ్ మాట్లాడుతూ మెడ రక్తనాళముకు అరుదైనా ఇటువంటి అరుదైన శస్త్రచికిత్స నిర్వహించడం వరంగల్‌లో ప్రథమంగా జరిగింది. అత్యాధునిక సదుపాయలనుఅందిస్తున్న మెడిక వర్ హాస్పిటల్స్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ఎటువంటి క్లిష్టతరమైన జబ్బులకైనా మెడికవర్ హాస్పిటల్లో అన్ని రకాల శస్త్ర చికిత్సలుఅందుబాటులో కలవన్నారు. క్లస్టర్ హెడే సిద్ధారెడ్డి మాట్లాడుతూ అధునాతన వైద్య సాంకేతికతో రోగులకు అసాధారణమైన సంరక్షణ అందించడమే లక్ష్యం అన్నారు. అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన డాక్టర్స్ కలిగిన మెడికవర్ హాస్పిటల్స్ ఇలాంటి ఎన్నో అరుదైన శస్త్ర చికిత్సలు చేయడంలో ఎల్లపుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు. సమావేశంలో మార్కెటింగ్ హెడ్ నమ్రత, సెంటర్ హెడ్ డాక్టర్ ప్రమోద్ పాల్గొన్నారు.



పశుసంవర్ధక శాఖను పట్టించుకోని ప్రభుత్వం

జీఎంపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్

నవతెలంగాణ-నయీంనగర్

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా నేటికీ పశు సంవర్ధక శాఖను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ అన్నారు. హనుమకొండలోని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం గురువారం గంటే సమ్మయ్య అధ్యక్షతన రామ్ నగర్ లో జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉడుత రవీందర్ మాట్లాడుతూ నేటికీ గొర్రెలు మేకలకు మందులు వ్యాక్సిన్స్ లేక గొర్ల కాపర్లు ప్రైవేటు మెడికల్ స్టోర్ లో కొనుగోలు చేస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. శాఖ రాష్ట్ర డైరెక్టర్ ను కూడా నియమించకపోవడం, మంత్రిని కేటాయించకపోవడం శాఖను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. సంఘం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఎన్నికలు అయిపోయిన తర్వాత గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ చేయకుండా మోసం చేసిందని అన్నారు 50 సంవత్సరాలు దాటిన వారికి 5000 పెన్షన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని గొర్లకు మేకలకు ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ ,బండారి నారాయణ, సమ్మయ్య, చీరలు, పర్వతాలు, సాంబరాజు, నాగేశ్వరరావు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
శుక్రవారం సెప్టెంబర్ 13, 2024

16న చలో భూపాలపల్లి జన చైతన్య యాత్ర



నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లాలో 16 తేదీన జరగబోయే చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ అయూబ్‌ఉద్దీన్ కోరారు. గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ మలిదశ పోరాటంలో భాగంలో క్రియాశీలకంగా ఉద్యమం చేసిన నాయకులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా 250 గజాల భూమి, ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని కోరారు. బస్‌పాస్ సౌకర్యం, రూ.25వేల పింఛన్ ఉద్యమకారుల కుటుంబాలకు హెల్త్ పాలసీ అందించాలని కోరారు. లేదంటే మరో తెలంగాణ ఉద్యమ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆయనవెంట తెలంగాణ ఉద్యమ ఫోరమ్ మండల అధ్యక్షులు సట్ల సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ కలికోట దేవేందర్, నల్ల బుగ ధర్మయ్య ఆన్కారి ప్రభాకర్, అక్ర మొద్దీన్ జనగాం పోచం, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం ఎంపీడీఓ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ పుట్టల రమేష్ ఆకస్మికంగా మృతిచెందాడు. అతని కుటుం బానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీ ఉద్యోగులు అలందరు కలిసి చే యూతనిచ్చారు. వారు సేకరించిన మొత్తం రూ.166301 నుండి రూ.1,50,000 పుట్టల రమేష్ కూతురు పుట్టల రాగిణి పేరిట సుకన్య సమృద్ధి యోజన పథకం కింద పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్సడ్ డిపాజిట్ చేశారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు సంబంధిత బాండ్ పత్రాన్ని, మిగిలిన మొత్తం రూ.16301 రమేష్ సతీమణి రజితకు అందజేశారు. అనంతరం బాధితురాలు రజిత మాట్లాడుతూ... తాను డిగ్రీ చదివానని, తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కలెక్టర్‌ను కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం శ్రీనివాస్, ఉపాధి హామీ ఏపీఓ ఎం కు మార స్వామి, ఉపాధి హామీ ఉద్యోగులు ఇంజినీరింగ్ కన్సల్‌టెంట్స్ నా గేందర్, మంగీలాల్, ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, షఫియొద్దీన్, రాజేందర్, శ్రీనివాస్, రాజకుమార్, సీసీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనే లక్ష్యం : పీఆర్టీయూ



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనే పీఆర్‌టీయూ లక్ష్యమని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సి ఆవరణలో ఏర్పాటు చేసిన పీఆర్టీయూ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ, డైటలెక్చరర్స్, డిప్యూటీ ఈఓ పోస్టులను పంచాయతీ రాజ్ టీచర్స్‌తో భర్తీ చేయాలని కోరారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పోలు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం అనిల్, అసోసియేట్ అధ్యక్షులుగా నోముల రవీందర్, మహిళ ఉపాధ్యక్షులుగా శాంత, కార్యదర్శిగా గోనెల చంద్రయ్య మహిళ కార్యదర్శిగా రాధికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యవర్గము పని చేసి ఇతర మండలాలకు పదోన్నతి, బదిలీ పై వెళ్లిన ప్రణీత సదానందంను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి అనిల్,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సాదిక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు క్రిష్ణా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సాంబయ్య, ఎన్నికల అధికారి బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

- డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలు, పీఆర్‌సి ని వెంటనే ప్రకటించి, సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డీటీఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి మండల కమిటీ ప్రధాన కార్యదర్శి టి గోవర్ధన్ ఆధ్వర్యంలో మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి హాజరై మాట్లాడుతూ... గత ప్రభుత్వం మాదిరిగా ఇబ్బందులు పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ వీరన్న, సీనియర్ నాయకులు కే దేవదాసు, అశోక్, జయప్రకాష్, సుదర్శన్ పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి : బీజేపీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్‌రెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలకు నిరసనగా గురువారం జిల్లా కేంద్రంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ... అమెరికా పర్యటనలో భారతదేశ కీర్తి ప్రతిష్టలను, ప్రజాస్వామ్యం పట్ల, భారతదేశ ప్రజలను అవమానించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. దేశంపై అక్కస్సుతో విషం చిమ్ముతున్నారనీ. రిజర్వేషన్ల రద్దుకు తెరలేపోతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పడం ద్వారా కాంగ్రెస్ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరి బయట పడిందని అన్నారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బట్టు రవి, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్‌రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలసాని తిరుపతిరావు, బీజేపీ జిల్లా సభ్యత్వ సహ ప్రముక్ రాజేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గాలిఫ్ తదితరులు పాల్గొన్నారు

ఎస్ఎస్‌వీఎం టీచర్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండలం సూరారం లోని ఎస్ఎస్‌విఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ టీచర్ కొయ్యల సాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకు న్నారు. గురువారం కాటారం కేంబ్రిడ్జి స్కూల్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో కాటారం ఎస్ఐ అభినవ్, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లా డుతూ... పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణ పై ఒక పీరియడ్ నిర్వహించాలని సూచించారు. గంజాయి తదితర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ కాటారం ఏరియా కమిటీ ప్రెసిడెంట్ కొట్టే శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్ రావ్ జిల్లా ప్రధాకార్యదర్శి సంపత్ రావ్, ఐదు మండలాల పాఠశాలల కరస్పాండెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నివేదికలు సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కేజీబీవీ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టేందుకు ఇంజినీరింగ్ అధికారులు వాస్తవ నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడీఓసి కార్యాలయంలో ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కేజీబీవీ, మోడల్ రెసిడెన్షియల్ వసతి గృహాల్లో మరమ్మతులు, ప్రాథమిక, కమ్యూనిటీ ఆస్పత్రుల నిర్మాణ ప్రగతి పనులపై పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ, టీజీడబ్ల్యూఐడిసి, టీజీఎంఐడిసి, వైద్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, కెజిబివి, మోడల్ రెసిడెన్షియల్ వసతి గృహాలు 55 ఉన్నాయని, అట్టి వసతి గహాలు మరమ్మతులు చేపట్టేందుకు సోమవారం వరకు అంచనా నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఉప ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల నిర్మాణ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్ర ప్రధాన ఆస్పత్రిలో సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటుకు అయ్యే ఖర్చులకు ప్రతిపాదనలు ఇవ్వాలని తెలిపారు. మూడు నెలల వ్యవధిలో సిటీ స్కాన్ సేవలు అందుబాటులోకి తేవాలని అన్నారు. యంత్రం ఏర్పాటుకు రూములో ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాలు కల్పన కు ఇదివరకే ఆయా శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారు లతో సమావేశం నిర్వహించి మరమ్మతులు నిర్వహణకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని ఆదేశించామన్నారు. ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో వసతిగృహాలను తనిఖీ చేయాలని అన్నారు. వినియోగంలో ఉన్న ఆర్ఓ ప్లాంట్లు, నూతనంగా ఏర్పాటు చేయాల్సిన ఆర్ఓ ప్లాంటులపై ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. మరుగుదొడ్లు మరమ్మతులు, అదనపు మరుగుదొడ్ల నిర్మాణం, తలుపులు, కిటికీలు ఏర్పాటు, రక్షిత మంచినీటి కోసం ఆర్వో వాటర్ ప్లాంట్, సోలార్ వాటర్ హీటర్, విద్యుత్ హీటర్లు ఏర్పాటు, కోతుల బెడద నివారణకు ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు లాంటి అవసరాలకు అంచనాలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలో నిర్మాణం పూర్తయిన ఆరోగ్య కేంద్రాలకు రంగులు వేయు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న సబ్ సెంటర్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కొన్నిచోట్ల నిర్మాణం మొదలు పెట్టని హెల్త్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని టిజిఎంఐడిసి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పూర్తిస్థాయిలో హెల్త్ సబ్ సెంటర్లు అందుబాటులోకి తీసుకురావడం వల్ల ప్రజలకు వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి మధుసూదన్, పీఆర్ ఈఈ దిలీప్, టీజడబ్ల్యూఐడీసీ ఈఈ నరేందర్ రెడ్డి, టీజీఎంఐడీసీ ఈఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'నిమజ్జనం'కు అన్ని ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్, ఎస్పీ



నవతెలంగాణ-మహదేవపూర్

ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ కిరణ్ కారే అధికారులను ఆదేశించారు. గురువారం మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం లోని రాజరాజేశ్వర వసతి గృహంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరేతో కలసి రెవెన్యూ, పోలీస్ పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, నేషనల్ హైవే, విద్యుత్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, మత్స్యశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి, కమిటీ సభ్యుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 16, 17 తేదీల్లో కాళేశ్వరం వద్ద గోదావరిలో వినాయక నిమజ్జనానికి భూపాలపల్లి, ములుగు, వరంగల్ జిల్లాల నుండి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నదని పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారీగా విధులు నిర్వహించాలని తెలిపారు. నిమజ్జనం చేయడానికి రెండు పాయింట్లు అలాగే రెండు క్రేన్ లు ఏర్పాటు చేశామన్నారు. క్రేన్స్ ద్వారానే విగ్రహాలు నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే ప్రజలు జిల్లా యంత్రాగం నిర్దేశించిన ప్రదేశం వరకే అనుమతి ఉంటుందని సూచించారు. నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ ద్వారా ప్రజలకు తాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ఆదేశించారు. మేఘా సంస్థ ద్వారా రెండు జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గజ ఈతగాళ్ళు లైఫ్ జాకెట్లు ధరించి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడిన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ఆంక్షలు పాటించాలని తెలిపారు. ఏర్పాట్లను కాటారం సబ్ కలెక్టర్ మ యాంక్‌సింగ్ పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. రెండు రోజులు మద్యం విక్రయాలు నిలిపి వేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మా ట్లాడుతూ... పటిష్ట పోలిస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శోభాయాత్ర కొనసాగే మార్గా లలో నిఘా ఉంటుందని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బం దులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాల ని సూచించారు. భూపాలపల్లి, కాటారం, మహాదేవ పూర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలని, అత్యవసర చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారా యణ రావు, కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మ హాదేవ పూర్ సీఐ రామచంద్రరావు, కాళేశ్వరం ఎస్సై చక్ర పాణి, తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం కమిటీ సభ్యులతో శాంతి సమావేశం



నవతెలంగాణ-మహదేవపూర్

మీలాద్ ఉన్‌నబీ పండుగను పురస్కరించుకొని మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో కాటారం డీఎస్పీ జి రామ్మోహన్‌రెడ్డి, మహాదేవపూర్ సీఐ రామచందర్‌రావు, ఎస్సై కే పవన్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం మండల మసీద్ కమిటీ సభ్యులతో పీస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... శాంతియుతంగా పండుగను నిర్వహించుకోవాలని అన్నారు. ఇతర పండుగ జరుపుకునే నిర్వాహకులతో గొడవలు పెట్టుకోవద్దని అన్నారు. ఎటువంటి చిన్న సమస్య తలెత్తినా పోలీసులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మత పెద్దలు, సీఐ, ఎస్ఐ, సివిల్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం సూరారం గ్రామ పరిధి ఎల్కేశ్వరం అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ రాధిక ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ప్రైమరీ విద్యపై అవగాహన కల్పించారు. పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం సిద్దిస్తుందని తెలిపారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, ఏఎన్ఎం సుశీల, ఆశ శైలజ, అంగన్‌వాడీ టీచర్లు కె సునిత తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జా చేస్తే చర్యలు : తహసీల్ధార్ హేమ



నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు ఉంటాయని తహసీల్దార్ హేమ హెచ్చరించారు. గురువారం చిట్యా ల మండలంలోని తిరుమలాపూర్ శివారు సర్వేనెంబర్-206లో కబ్జాకు గురైన భూమిని సందర్శించారు. అట్టి భూమి ప్రభుత్వ భూమిగా గుర్తించారు. అయితే అక్రమంగా ఆ ప్రభుత్వ భూమిని కొందరు సాగు చేసి అందులో ఆయిల్ ఫామ్, జామ్ ఆయిల్ పెంచుతున్నట్లు తెలిపారు. తక్షణమే సదరు రైతులను పిలిచి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించమని హెచ్చరించారు. కాగా గత పది రోజుల క్రితం ఇదే విషయం నవతెలంగాణలో కథనం ప్రచురితమైన విషయం విధితమే. అనంతరం సర్వే చేసి 10 ఎకరాల ప్రభు త్వ భూమి ఆక్రమించి ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆమె భూమిని సందర్శించి వివరాలు సేకరించారు. ఆమె వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, సర్వేయర్ రామకష్ణ, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



సెర్ప్ జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, వెలుగు మండల సమాఖ్య ఆధ్వర్యం లో మహిళా శక్తి కార్యక్రమాల పై లబ్దిదారులకు గురువారం మండల కేంద్రం లోని రైతు వేదికలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బండారి మంజుల అధ్యక్షతన అవగహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఎం రవి మాట్లాడుతూ పీఎంజీపీ కింద 35 శాతం సబ్సిడీ బ్యాంక్ ద్వార మహిళా సంఘాల సభ్యులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ.. పాడి గేదెల రకాలు, ఫీడింగ్ తదితర విషయాలపై లబ్దిదారులకు అవగాహన కల్పించారు. పెరిటి, నాటు కోళ్ల పెంపకంలో నాలుగు ఐదు నుంచి ఆరు వారాల వరకు లాభాలు పొందవచ్చున్నారు. ఈ సదస్సులో ఎంపీడీఓ హుస్సేన్, డీపీఎంలు నారాయణ, రవి, ఏపీఎం అంబాల రవి వర్మ పశు వైద్యాధికారి రాకేష్, ఏపీఓ హలీమ్, అకినపల్లి ఏపీజీ వీబీ బ్యాంక్ మేనేజర్ అనిల్, సీసీలు బాబురావు, శ్రీనివాస్, ప్రవీణ్,మండల సమాఖ్య కార్యదర్శి,కోశాధికారికులు కొండ్ర శోభ,పెండ్యాల శిరీష విఓఏలు, మహిళా శక్తి లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఘన సత్కారం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్‌కు చెందిన నిరుపేద కుటుంబం బానమ్మ,సమ్మయ్య దంపతుల చిన్న కుమార్తె చిలుముల శిరీష మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ ఫైనల్ ఇయర్ పూర్తి చేసి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ తెలుగులో సీటు సాధించింది. ఆమెను గురువారం కళాశాలలో ప్రిన్సిపల్ జన్ను విజయ్‌కుమార్, అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ... విద్యార్థులందరూ శిరీషను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

వికలాంగులకు బస్సు పాసులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని రాపెల్లికోట గ్రామంలో గురువారం అర్హులైన వికలాంగులకు టీజీఎస్‌ఆర్‌టిసి వికలాంగుల బస్‌పాస్‌లను అంద జేశారు. ఈసందర్భంగా విలేజ్ బస్ ఆఫీసర్ వేల్పుల చంద్రమౌళి మాట్లా డారు. 12 మంది వికలాంగులకు బస్‌పాసులు అందజేసినట్టు చెప్పారు. ఆధార్ కార్డు, సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్, ఫొటో, రూ.50రుసుంతో సమీప బస్‌పాస్ కౌంటర్ లలో కూడా బస్సు పాస్ తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, తదితరులు పాల్గొన్నారు.

పాము కాటు గురైన రైతు.. కాపాడిన వైద్యులు

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామ యువ రైతు దుర్గం నరేష్ తనకున్న వ్యవసాయ క్షేత్రంలో రోజుమాదిరిగా పనులు చేసుకుంటున్నాడు. గురువారం పాము కాటుకు గురికాగా అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించారు. ఆస్పత్రి వైద్యులు విజయ్‌కుమార్ చికిత్స అందించి భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. మరియా (నర్సింగ్ ఆఫీసర్) ఎండి మాశుకు అలీ (హెల్త్ సూపర్వైజర్) సత్యనారాయణ (హెల్త్ అసిస్టెంట్), సుధాకర్ (ల్యాబ్ టెక్నీషియన్), లక్ష్మి (ఫార్మసిస్ట్,) శ్రీనివాస్, మల్లే శ్వరి(కాంటిజెంట్ వర్కర్లు) పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఈ నెల13,14న హైదరాబాద్ లోని రమ్య గార్డెన్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి పార్లమెంటస్ సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్ కం టోర్నమెంట్‌లో మండలంలోని వేములపల్లి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు ఆరుగురు ఎంపికైనట్లు మాజీ ఫిజికల్ డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు రాజబోయిన భిక్షపతి తెలిపారు. హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన వరంగల్ ఉమ్మడి జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాల్ బాడ్మింటన్ సెలక్షన్ ట్రయల్స్‌లో ఆరుగురు విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో పాండవుల విశాల్ 6వతరగతి,పాండవుల నాగరాజు 10వతరగతి, బాలికల విభాగంలో కంకటి వైశాలి, గుత్తికొండ కీర్తన10వతరగతి నుండి ఎంపికయ్యారని తెలిపారు. సదరు విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మోటపోతుల రజిత, కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, రాజు, సత్యనారాయణ, యుగంధర్, రవీందర్‌రెడ్డి, పాషా జి, రాజ్దీప్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

నేడు గ్రామపంచాయతీలో ఓటర్ల జాబితా : ఎంపీడీఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం, గ్రామ పంచాయత ఎన్నికలకు గాను ఓటర్ జాబితాను వార్డు వారీగా, అన్నీ గ్రామ కార్యాలయాల్లో నేడు ఓటర్ జాబితా ప్రకటిస్తామని ఎంపీడీవో వెంక టేశ్వర్లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ జాబితా పై 18న జిల్లా స్థాయిలో, 19న మండలస్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహి స్తామని అన్నారు.అభ్యంతరాలు ఉంటే టే గ్రామ పంచాయతీల్లో తెలియ జేయాలని కోరారు.

వరద బాధితులను కేంద్రం ఆదుకోవాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్రంలో ఇటీవల కుసిన బారీవర్షాలకు నష్టపోయిన వరద బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ, వరంగల్ ఉమ్మడి జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం వెంటనే వరద వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని కోరారు. ఈ విపత్తును జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం రైతులను, నరిశ్రయులను ఆదుకోవాలని డి మాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్య దర్శి సోత్కు ప్రవీణ్ కుమార్, జిల్లా సమితి నాయకులు క్యాథ రాజు సతీష్, మా తంగి రామచందర్ నూకల చంద్రమౌళి, నేరెళ్ల జోసెఫ్, పీక రవి, తిరుపతి, జోగేషగోలి లావణ్య, వనిత, సంధ్య, స్వప్న, రజిత, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మార్పు కోరే యువతకు ఆదర్శం సీతారాం ఏచూరి

గొప్ప ప్రజానాయకున్ని కోల్పోయాం : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-జనగామ

సమాజం మార్పు కోరే యువతకు ఆదర్శం అయిన సీతారాం హేచూరిని కోల్పోవడం బాధాకరమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ (ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణ వార్త వినగానే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి జేఎన్‌యులో విద్యార్థి దశలో ఏచూరితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీతారాం ఏచూరి జేఎన్‌యులో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా ఉండి అనేక విద్యార్థిసంఘాల నాయకులకు స్ఫూర్తిని ఇచ్చాడన్నారు. తాను విద్యార్థి దశలోనే వామపక్ష భావాలకు ఆకర్షితులు కావడానికి తనకు స్ఫూర్తిదాత సీతారాం ఏచూరి అన్నారు. భారతదేశంలో సమ సమాజం ఏర్పడాలని ఆశించి చివరి క్షణం వరకు దాని కోసమే పనిచేసిన సిద్ధాంతకర్త, గొప్ప ప్రజా నాయకుడు సీతారాం ఏచూరి అని ఘన నివాళులు అర్పించారు.

పోలియో పహాణికి రైతుల పడిగాపులు



నవతెలంగాణ పాలకుర్తి రూరల్

రైతులు మార్టిగేజ్ రుణాల కొరకు బ్యాంకులో దరఖాస్తు చేసుకుంటే బ్యాంకు వారు ప్రస్తుత పహానినఖల్, 1బితో పాటు పదేళ్ల పోలియో పహాణిల నఖల్ కొరకు నెలరోజుల నుండి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికా రులు పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుల తర బడి కార్యాలయం చుట్టూ తిరగడం వల్ల ఇంటి వద్ద వ్యవసాయ పనులకు ఆ టంకం కలుగుతుందని వారు అంటున్నారు. అధికారులు నిర్ణీత సమయం కేటాయించి మాకు సకాలంలో మాకు కావాల్సిన డాకుమెంట్లు అందించినట్లయితే బాగుంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పదేళ్ల పహాణీలకు ఆలస్యం : పి.శ్రీనివాస్ ,తహసీల్దార్ పాలకుర్తి

గ్రామాలవారిగా పురాతన రికార్డులు వెతికి పహాని ఇవ్వడానికి ఆలస్యం అవుతుంది. గత రెండు మూడు సంవత్సరముల రికార్డు అయితే సులభంగా తీసి ఇవ్వగలవు. గత పది సంవత్సరముల రికార్డు ఇవ్వడానికి కొంత సమయం పడుతుంది. రైతులు స్వయంమనమ్ పాటించాలి.

పేకాట రాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని విసునూరులో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించిన పోలీసులు గురువారం పేకాట రాయొళ్లను అరెస్టు చేశారు. పేకాట ఆడుచున్నారని సమాచారాన్ని తెలుసుకున్న ఎస్సైలు మోడం సాయి ప్రసన్న కుమార్, యాకూబ్ హుస్సేన్ లు తమ పోలీస్ సిబ్బందితో మెరుపు దాడి నిర్వహించి నలుగురిని అరెస్టు చేయడంతో పాటు 6,170 నగదు, 2 సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై సాయి ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పేకాటతో కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని తెలిపారు.

పేకాట ఆడే వారి పట్ల కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలో సఫాయి కార్మికుడి మృతి



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పోచన్నపేట గ్రామపంచాయతీలో సఫాయి కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్న ఆగయ్య గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే గురువారం మృతి చెందాడు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట్ రూ.10 వేలు అందించారు. అనంతరం మాజీ సర్పంచ్ గట్టు మంజుల మల్లేశం, మాజీ ఎంపీటీసీ మామిడి అరుణ ఐలయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత పదేళ్లగా నుండి పనిచేస్తున్న సఫాయి కార్మికుడు మతిచెందరం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కొమరవెల్లి శ్రీనివాస్, కాళ్ల ప్రభాకర్ గొల్లపల్లి బాబు గౌడ్, అన్వర్, లలితశ్యామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-కొడకండ్ల

సీజన్ వ్యాధులు ప్రభలుతున్నందున ఆరోగ్య కేంద్రాల పని తీరును పర్యవేక్షించేందుకై గురువారం జిల్లా వైద్యాధికారి రవీందర్ కొడకండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. మందులను భద్రపరచు గది, ల్యాబ్ టెక్నీషియన్ రికార్డు, ఓపిరికార్డును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్ వ్యాధులు ప్రబలుతున్నందున డాక్టర్లు ఏఎన్ఎంలు హాస్పిటల్ లో ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని కోరారు విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో పనిచేసే ఎఎన్ఎంలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏమైనా వైద్య క్యాంపులు అవసరమైతే డాక్టర్ దృష్టికి తేవాలనిసూచించారు. డాక్టర్ హరికృష్ణ జిల్లా వైద్యాధికారికి సిబ్బంది లేరని వర్షం వచ్చినప్పుడు పురాతన బిల్డింగ్ అయి కురుస్తుందని జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా జిల్లా వైద్యాధికారి స్పందించి ఏమైనా కొంత నిధిని కేటాయించి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ భాస్కర్ మండల వైద్యాధికారి హరికృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరద నష్టాన్ని, జాతీయ విపత్తుగా ప్రకటించాలని ధర్నా



నవతెలంగాణ-జనగామ

తెలంగాణలో వచ్చిన భారీ వర్షాల వలన జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం తుఫాను వరద నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి అని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా తెలంగాణలో వచ్చిన వరద బీభత్సం వలన పెద్దఎత్తున ఆస్తి నష్టము, మనుషులతో పాటు వేలాదిగా పశువులు, మేకలు, గొర్రెలు కొట్టుకపోడంతో పాటు అనేక రోడ్లు తెగిపోయినవి చెరువు కుంటలు తెగి పోయాయన్నారు.

కేంద్ర ప్రభుత్వము బాధ్యత గా స్వీకరించి జరిగిన అపార నష్టాన్ని కేంద్ర జాతీయ విపత్తు గా గుర్తించి, తక్షణమే పదివేల కోట్ల రూపాయలు విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరు సుగుణమ్మ, సిపిఐ జనగామ జిల్లాసహాయ కార్యదర్శి ఆది సాయన్న, సిపిఐ జిల్లా నాయకులు మంగళంపల్లి జనార్దన్, జనగామ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, రావుల సదానందం, పాతూరి ప్రశాంత్, చింత కింది అరుణ,మోటే శ్రీశైలం, గుగులోతు సఖి, చామకూర యాకూబ్, చెల్లోజు మల్లేశం, భూమల ఐలయ్య, గుట్టేటిరాజు, బుడిగెవీరస్వామి, లక్ష్మయ్య, దయ నగేష్, గోలేనుకొండ, కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గణపయ్యకు పిండి వంటలతో నైవేద్యాలు



నవతెలంగాణ-పాలకుర్తి

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో గల రాజు చౌరస్తాలో గజనాన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపయ్యకు మహిళలు 516 పిండివటలతో నైవేద్యాలను సమర్పించారు. గజానన ఉత్సాహ కమిటీ సభ్యులు తీరక పూలతో గణపయ్యను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గజానన ఉత్సవ కమిటీ అధ్యక్షులు తమ్మి రమేష్, గౌరవ అధ్యక్షులు ఛారగొండ్ల ప్రసాద్, రాపాక సోమశేఖర్, దేవసాని కపకర్, సత్తి బాబు, రాము, ప్రదీప్, భాను,ఉదయ్, మాదంశెట్టి భాస్కర్, బొమ్మగాని ప్రదీప్ గౌడ్, చిలుక మారి సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఓర్వలేకనే బీజేపీ దిగజారుడు రాజకీయాలు

- **కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే భారతీయ జనతా పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. అమెరికాలో ఒక ప్రెస్‌మీట్‌లో రాహుల్‌గాంధీ మాట్లాడిన మాటలను బీజేపీ అనుకూలంగా మలుచుకొని దేశ ప్రతిష్ట దిబ్బతీస్తున్నారనే నెపంతో రాహుల్‌గాంధీపై ఆరోపణలు చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గానీ, ఆ పార్టీ నాయకులు గానీ ఎప్పుడూ దేశం కోసం ప్రజల ఔన్నత్యం కోసం పాటుపడతారని, ఆనాటి నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ నుండి పేద ప్రజల అభివృద్ధి కోసం వారి సుఖశాంతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మెప్పు పొందారని, ముఖ్యంగా బ్యాంకుల జాతీయీకరణ, గరీబి హఠావో, 20 సూత్రాల పథకం, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచన తదితర సంఘటనలు జరిగిన సమయంలో నాటి బిజెపి నేత ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న అటల్ బిహారీ వాజ్పేయి ఇందిరా గాంధీని దుర్గామాతగా కీర్తించాడు అన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం, ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించారన్నారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం తథ్యమన్నారు.

పోరాటాల గడ్డ జనగామతో ఏచూరికి ఎనలేని అనుబంధం





అమరవీరుల వారోత్సవ సభలో...



జనగామలో...



జనగామలో...

నవతెలంగాణ-జనగామ

సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి ఆ పార్టీకి తీరని లోటు. కామ్రేడ్ ఏచూరి సీతారాం మరణం జనగామ జిల్లా ప్రజలతోపాటు సీపీఐ (ఎం) పార్టీ శ్రేణులు నాయకులను తీవ్రదిగ్భ్రాంతికి గురిచేసింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటల తోపాటు పలు ప్రజా ఉద్యమాలకు నిలయంగా మారిన జనగామ జిల్లా ప్రజలతో సీతారాంఏచూరికి ఎనలేని అనుబంధం ఉందని చెప్పవచ్చు. జిల్లాలో నిర్వహిస్తున్న పలు ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా ఉంటూ వాటిని సరియైనమార్గంలో నడిపించడానికి ప్రత్యక్ష, ప్రత్యక్ష పరోక్ష పద్ధతిలో సహకారం అందించారు. 1994లో నిర్వహించినశాసనసభ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్ వేసే కార్యక్రమంలో సీతారాం ఏచూరి పాల్గొన్నారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలిచేందుకు అవసరమైన వ్యూహం ఎత్తుగడలను పార్టీ శ్రేణులకు బోధించారు. అవసరమైన వారిని సమావేశపరిచి గెలుపుకు సంబంధించిన పలు అంశాలను పార్టీనాయకులతో పాటు అప్పటి టీడీపీ నాయకులతో మాట్లాడారు. ఏచూరి చూపిన చెప్పిన పలు సూచనలు సలహాలతో ఎన్నికల్లో ముందుకు దూకిన పార్టీ శ్రేణులు సీపీఐ(ఎం) అభ్యర్థి సిహెచ్ రాజారెడ్డిని ఘనవిజయం వైపుగా నడిపించారు. సీపీఐ(ఎం) అభ్యర్థి జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందడంలో ఏచూరి కృషి ప్రధానమని చెప్పవచ్చు.

రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో ఏచూరి

జనగామ జిల్లా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి పాల్గొన్నారు. జిల్లాలో ప్రజా ఉద్యమాలు గుడిసెవాసుల పోరాటాలు ఉవ్వెత్తున నిర్వహిస్తున్న సమయంలో 2022 సెప్టెంబరు 17న జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ గ్రౌండ్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు సభలో ఆయన పాల్గొని ఉత్తేజంగా ప్రసంగించారు.

- **కమ్యూనిస్టు ధృవతారకు పార్టీ శ్రేణుల ఘన నివాళి**

ప్రజా ఉద్య మాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలు, గుడిసెల పోరాటాలు, కార్మి కుల హక్కులకోసం పోరాడిన చరిత్ర జనగామ గడ్డకు ఉందని చాటి చెప్పారు. ఆ నాడు ప్రజా ఉద్యమాలకు అవసరమైన సూచనలు సలహాలు పార్టీ శ్రేణులకు అందించారు.

అమరుల కుటుంబాలతో అనుబంధం...

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబ సభ్యులతో సీతారాం ఏచూరికి ఎనలేని అనుబంధం ఉంది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రధాన ప్రాంతమైన కడవెండి, సీతారాంపురం, పాలకుర్తి, ధర్మపురం, కడవెండి తదితర ఉద్యమ చరిత్ర గల గ్రామాలలో పర్యటించి అప్పటి సాయుధ పోరాట అమరవీరుల స్థూపాలను సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి అప్పటి పోరాట చారిత్రక నేపథ్యాన్నినెమరు వేసుకున్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్థూపాన్ని, వీరనారి చాకలి ఐలమ్మ, ఠానునాయక్, తిరుపతయ్య, లండన్ నల్ల నరసింహులు, పందిగూట వెంకటయ్య, షేక్ బందగి ఇలా స్థూపాలను సందర్శించి వారికి నివాళలర్పించారు. జాతీయ కార్యదర్శి హోదాలో అమరవీరుల స్థూపాలను సందర్శించి వారి కుటుంబాలను కలవడంతో ఆ ప్రాంతమంతా ఆప్యాయత అనుబంధాలతో పార్టీ శ్రేణులకు బలంగా మారింది అని చెప్పవచ్చు. సీతారాం ఏచూరి పర్యటన ఈ ప్రాంతంలో సాగుతున్న పలు ప్రజా ఉద్యమాలకు ఊపిరి అందించినట్లుగా అయింది.



దొడ్డి కొమురయ్య స్థూపం వద్ద...

ప్రజా ఉద్యమాలకు తీరని లోటు : మోకు కనకారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

కమ్యూనిస్టు ధ్రువతార, ప్రజా ఉద్యమ నేత సీతారాం ఏచూరి మరణం సీపీఐ(ఎం) పార్టీతో పాటు ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. గురువారం ఏచూరి మతికి ఆయన తీవ్ర సంతాపం తెలిపారు. జిల్లాలోని పలు ప్రజా ఉద్యమాలతో పార్టీ నేతగా ఏచూరికి సంబంధం ఉందన్నారు. సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి మరణం విచారకరమన్నారు.

ప్రజా ఉద్యమాలకు, సీపీఐ(ఎం) పార్టీకి ఏచూరి మరణం తీరనిలోటు

- **ప్రపంచ మేధావి సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు**
- **నివాళులర్పించిన సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ**



నవతెలంగాణ-జనగామ

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్)అఖిల భారత ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలతో పాటు సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఢిల్లీలోని ఎయిమ్స్ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మరణించిన వార్త విన్న జనగామ పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా పార్టీ కార్యాలయంపై ఉన్న జెండాను అవనతం చేసి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం జనగామ చౌరస్తాలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన సంతాప సభకు జోగు ప్రకాష్ అధ్యక్ష వహించగా కనకరెడ్డి మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లో సమకాలిన నాయకులలో అగ్రగణ్యుడు సీతారాం ఏచూరి అన్నారు. విద్యార్థి దశలో జేఎన్‌యులో విద్యార్థి ఉద్యమంలో మూడుసార్లు ఎస్ఎఫ్ఐ నాయకుడిగా ఎన్నికలలో విజయం సాధించి విద్యార్థి ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. అనంతరం సీపీఐ(ఎం)లో యువ నాయకుడుగా, రాజకీయ విశ్లేషకుడిగా అంతర్జాతీయ కమ్యూనిస్టు పరిణామాలను విశ్లేషణచేసి మార్గ నిర్దేశం చేసిన గొప్ప ప్రజానాయకుడు అన్నారు. అలాగే పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై గలమెత్తిన గొప్ప పార్లమెంటేరియన్ అన్నారు. అలాగే సీపీఐ(ఎం) ఆల్ ఇండియా కార్యదర్శిగా మూడుదఫాలుగా ఎన్నికై ప్రజా ఉద్యమాలను నడిపించడంలో ప్రజలలో తనదైన ముద్రను వేసుకున్నాడన్నారు. మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలలో దేశవ్యాప్తంగా బిజెపిని నిలువరించడంలో ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసి బిజెపిని ఓడించడం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. ఇలాంటి గొప్ప మహా నాయకుడు మరణించడం పార్టీకి తీరని లోటని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్లశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, సీనియర్ నాయకుడు బొట్ల శ్రీనివాస్, ఎండి.దస్తగిరి, పాము కృష్ణమూర్తి,బొడ్డు కర్ణాకర్, తుడి దేవదానం, పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కల్యాణి, పలేర్ల లలిత, కల్యాణం లింగం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం, అధ్యక్షుడు దడిగేసందీప్, నాయకులు బ్లేసింగ్‌టన్, సురేష్‌నాయక్, విష్ణు, సత్తిరెడ్డి, చిర్ర రజిత, వరలక్ష్మి, రజిత, సుగుణ, ఉపేందర్, మైబెల్లి, శ్రీకాంత్, మల్లేష్, ప్రశాంత్, ఎల్లయ్య ఉప్పలయ్య లక్ష్మీ, రాజయ్య, నరసింహులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల తుది ముసాయిదా జాబితాను జీపీల్లో ప్రదర్శించాలి

- **జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్**



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గ్రామ పంచాయతీలో గల వార్డుల వారీగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల తుది జాబితాను ఈ నెల 28వ తేదిన గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గ్రామ పంచాయతీ ఓటర్ల తుది జాబితా రూపకల్పన, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని (281) గ్రామ పంచాయతీ పరిధిలో (2576) వార్డులు ఉన్నాయని, ఇందులో భాగంగా 2,02,981 పురుష ఓటర్లు ఉండగా, 2,06,573 మహిళా ఓటర్లు కాగా, ఇతరులు నలుగురితో కలిపి మొత్తం 4,09,558 మంది ఓటర్లు నమోదై ఉన్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాపై 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, 18వ తేదీన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని, 26వ తేదీ లోపు మార్పులు, చేర్పులు, తొలగింపులు చేపట్టి, 28వ తేదీన తుది ఓటర్ల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు.%ఎ%అలాగే సీజనల్ వ్యాధులు విజంభించకుండా పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రతి గ్రామంలో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో ఇంటింటి సర్వే చేపట్టి ఆశాలు, స్వయం సహాయక సంఘాల మహిళలచే డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్, తదితర విష జ్వరాల పట్ల అవగాహన కల్పించాలని, రోడ్లపై, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలని, దోమల లార్వా పెరగకుండా ఫాగింగ్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పీ సీఈవో సరిత, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, ఈడీఎం గౌతమ్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తిగా ముందుకు వెళతాం : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తాం అని సీపీఐ(ఎం) పార్టీ పిలుపునిచ్చింది. గురువారం మండలంలో కొడవటూరులో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో గంగం సిద్ధారెడ్డి, వేములవాడ వీరయ్య, గాజుల మల్లేశం, మల్లం లక్ష్మీనారాయణలను తెలంగాణ సాయుధ పోరాట పక్షోత్సవాల సందర్భంగా వారిని స్మరించుకుంటూ ఎర్రజెండాను సీపీఐ (ఎం) మండల కమిటీ సభ్యుడు మిన్నలాపురం ఎల్లయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రజాకారుల అరాచకాలకు దొరల భూస్వాముల దుర్మార్గాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పేదలు తిరగబడి తమ హక్కులను కాపాడుకున్నారని ఆనాటి సాయుధ పోరాటంలో అసువులుబాసిన వీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళతామన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మిన్నలాపురం మల్లయ్య, మేకల ఆగమల్లయ్య, నడిగట్టు నరేష్, నీల మన్నెమ్మ బండ పోచమ్మ మేకల మల్లమ్మ, కొత్తపల్లి అంజమ్మ, బందారపు పార్వతమ్మ, పాకాల పోచమ్మ రాళ్లబండి కవిత, బండ నిర్మల, పాకాల కవిత, మల్లం సులోచన, మిన్నెలాపురం గట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అంశాలు పెండింగ్‌లో ఉండవద్దు

- **ధరణి, మీ సేవ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయండి**
- **ప్రతీ మంగళవారం రేషన్ షాప్ ను విజిట్ చేయాలి**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ధరణికి సంబంధించిన ఏ ఒక్క అప్లికేషన్ పెండింగ్ లో పెట్టొద్దని, త్వరి తగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆర్డిఓలను, తహసీల్దార్ లను ఆదేశించారు. ధరణి, ఎల్ఆర్ఎస్, మీసేవతదితర అంశాల మీద కలెక్టరేట్లోని మినీ కాన్ఫెరెన్స్‌హాల్‌లో కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్ లతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి దరఖాస్తులను జాప్యంలేకుండా త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ లను ఆదేశించారు. అప్లికేషన్ లకు సంబంధించిన నివేదికలు స్పష్టంగా ఉండాలని, సరైన డాక్యుమెంట్ లను పెట్టి పంపించాలని కలెక్టర్ అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో మరింత పురోగతి ఉండాలని, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు పర్యవేక్షించాలని, ఇరిగేషన్, రెవెన్యూఅధికారులు సమన్వయంగా పని చేయాలన్నారు. రేషన్‌షాప్‌లను ప్రతీ మంగళవారం తహసీల్దార్ లు, రెవె న్యూ ఇన్స్పెక్టర్, డిప్యూటీ తహసీల్దార్‌లు తప్పకుండా సందర్శించి ఆర్డీవోలకు నివేదిక పంపించాలన్నారు. మీ సేవ పెండింగ్‌లను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

ఎస్సీ యువతకు డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పేద ఎస్సీ నిరుద్యోగ యువతకు డ్రైవింగ్‌లో ఉచితంగా శిక్షణను ఇవ్వడంతో పాటు శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు కూడా అందజేస్తారని ఆశాఖ జిల్లా అధికారి దయానందరాణి గురువారం తెలిపారు. హకీంపేట జోనల్ స్టాఫ్‌ట్రైనింగ్ సెంటర్లో ఇచ్చే ఈ శిక్షణకు 18 నుండి 30 ఏళ్లలోపు ఉన్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువత అర్హులని, ఎంపికైన వారికి 38 రోజులపాటు శిక్షణ ఇస్తారని, శిక్షణ సమయంలో అవసరమైన హోటలాడ్జింగ్, బోర్డింగ్, బస్‌పాస్ సౌకర్యం అందజేస్తారని, ఈశిక్షణకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆధారు కార్డు, మీసేవ ద్వారా జారీచేసిన కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఎస్ఎస్సీ మెమో, టీసీ తదితర సర్టిఫికెట్లను దరఖాస్తుకు జత చేయాలని, దరఖాస్తులు ఈనెల 20 లోపు కలెక్టరేట్లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

విఘ్నేశ్వర మండపాల్లో ఝాన్సీరెడ్డి పూజలు



నవతెలంగాణ-పాలకుర్తి

విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువా రం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకుర్తి మండలంలోని పలు గ్రామాలను సందర్శించి గణేష్ ల వద్ద నిర్వహించిన పూజలతో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాలకుర్తిలో గల గుడివాడ విఘ్నేశ్వరుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, గుడివాడ విఘ్నేశ్వర ఉత్సా కమిటీ అధ్యక్షులు చిదురాల మహేందర్, మారం శ్రీనివాస్, తాళ్ల రామకృష్ణ, చారగొండ శివ, రేపాల అశోక్, నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం నెల్లుట్లలో కుడికాల సాయికృష్ణ తల్లి రుకుంబాయ్ గుండెపోటుతో మృతిచెందగా గురువారం వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళుల ర్పించి అంత్యక్రియలకు రూ.12 వేలు అందించారు. మండలం కేంద్రంలో ప్యాట కిష్టమ్మ కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగ రమేష్ , కడకంచి గట్టయ్య , యనగందుల భాస్కర్, మాజీ ఎంపీటీసీ గడిపెల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

వరద పునరుద్ధరన పనులు వేగవంతం చేయాలి

● మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో భారీ వర్షాల మూలంగా ఏర్పడిన వరద నష్టాన్ని నివారించి పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని పాలకమండలని కోరారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని 17వ వార్డు రామన్నపేట కాలనీలో భారీ వర్షాల కారణంగా వరద తాకిడికి దెబ్బతిన్న రోడ్లను, వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో జరిగిన నష్టాన్ని తక్షణం అంచనా వేసి నివేదిక సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్ , స్థానిక వార్డు కౌన్సిలర్ యాళ్ళ పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు బిల్డర్స్ అసోసియేషన్ సహాయం

నవతెలంగాణ -మరిపెడ



భారీ వర్షాలకు ఇండ్లు, వ్యవసాయం దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయి. మంగళవారం బిల్డర్స్ అసోసియేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉల్లేపల్లి, సీతారాంతండా, బాల్ని ధర్మారం ప్రాంతాలలో బాధితులకు సహాయం అందించారు. ఈ పంపిణీకి జాయింట్ కలెక్టర్ డేవిడ్, సీతఈవో పీ నర్మద, ఎంపీడీఓ పి విజయ పంపిణీ చేశారు. 25 కేజీల బియ్యం, రగ్గులు, నిత్య సరుకులు, జత బట్టలు, చిన్నపిల్లలకు బిస్కెట్స్, డ్రెస్సులు, సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ధారావత్ సోమ్లానాయక్, పంచాయతీ కార్యదర్శులు, మధుకర్, శ్రీనివాస్, విజయ కుమారి, తదితరులు ఉన్నారు.

అంచనాకు మించి కురిసిన వర్షాలతో అతలాకుతలమైన మానుకోట జిల్లాను ఆదుకోవడం కోసం వచ్చిన కేంద్ర బృందం పర్యటన సందిగ్ధంగా, అయోమయంగా ముగిసింది. బృంద సభ్యులు అలా వచ్చి ఇలా వెళ్లారని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర బృందం.. ఏమి అడిగింది.. జిల్లా అధికారులు ఏం చెప్పారని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. జిల్లాలో జరిగిన నష్టం ఎంత.. అధికారులు నివేదించింది ఎంత.. అనే చర్చ ప్రజల్లో జరుగుతుంది. భారీ వర్షాలు కురిసి 12 రోజులు అవుతున్నా జిల్లాలో జరిగిన నష్టం ఎంత అనేది అధికార యంత్రం ఇప్పటికీ ప్రకటించకపోవడంతో కేంద్ర బృందానికి ఇచ్చిన నివేదిక ఎంత అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది.

వరద నష్టం అంచనా రూ.1000 కోట్లు

-మానుకోట జిల్లాలో కేంద్రం పర్యటనపై సందిగ్ధం -ఇలా వచ్చి అలా వెళ్లడం పట్ల విమర్శలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లో భారీ వరదల మూలంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి 11వ తేదీ సాయంత్రం 6.31 గంటలకు వచ్చిన కేంద్ర బృందం ఆరుగురు సభ్యులు రెండు టీమ్‌లుగా విడిపోయి రెండు మండలాల్లో పర్యటించారు. మరిపెడ మండలంలోని పుల్లేపల్లి గ్రామంలో, సీతారాం తండాలో అలాగే డోర్నకల్ మండలంలోని ములకలపల్లిలో పర్యటించి బాధితులతో మాట్లాడారు. రెండో టీమ్.. మరిపెడ మండలం అబ్బాయి పాలెం, గాలివారి గూడెం, పురుషోత్తమయి గూడెం బ్రిడ్జి ప్రాంతాలతో పాటు మొలకలపల్లిలో తెగిన చెరువులు, రోడ్లను పరిశీలించారు. తిరిగి రాత్రి 9.20లకు ఖమ్మం వెళ్ళిపోయారు. సుమారు రెండు గంటలు వారి ప్రయాణానికే సరిపోయినట్టుగా తెలుస్తుంది. కేవలం గంట సమయం మాత్రం బాధితులతో మాట్లాడి పరిశీలించినట్టుగా చర్చ జరుగుతుంది.

వ్యవసాయ శాఖ నివేదిక

వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించిన నివేదిక ప్రకారం.. మహబూబాబాద్ జిల్లాలో జిల్లాలో మొత్తం పంటలు 3, 87,235 ఎకరాల్లో సాగు చేయగా 28,360 మంది రైతులకు చెందిన 40,696 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్టు అధికారులు నివేదికలు ఇచ్చారు. ఇందులో 4789 మంది రైతులకు చెందిన 6918 ఎకరాల్లో పత్తి, 1731 మంది రైతులకు చెందిన 24,194మంది రైతుల వరి, 103 మంది రైతులకు చెందిన 157 ఎకరాల్లో పెసర, 3,572 మంది రైతులకు చెందిన 5330 ఎకరాల మొక్కజొన్న పంటలు ధ్వంసమయ్యాయి. 2,866 మంది రైతులకు చెందిన మిర్చి, పసుపు ఇతర పంటలు ధ్వంసం అయినట్టు నివేదిక తయారు చేశారు. అలాగే 30 ఎకరాల్లో బొప్పాయి తోట ధ్వంసం అయినట్టు నివేదికలో పేర్కొన్నారు. నెల్లికుదురు మండలం ఆలేరు, డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామాల్లో 4 ఎకరాల నర్సరీ పూర్తిగా నాశనమైంది.

133 చెరువులకు వరద నష్టం

జిల్లాలో జిల్లాలో మొత్తం 1590 చెరువులు ఉండగా 133 చెరువులకు వరద నష్టం జరిగినట్టుగా నీటిపారుల శాఖ అధికారులు నివేదికలు పంపించారు. ఇందులో 73 చెరువులకు గండ్లు పడగా, 57 చెరువులకు నష్టం వాటిల్లింది. రెండు ఎస్సారెస్పీ కాలువలకు గండ్లు పడ్డాయి. వరదలో నష్టపోయిన చెరువుల తాత్కాలికంగా మరమ్మత్తు కోసం రూ.4.40 కోట్లు, పూర్తిస్థాయిలో మరమ్మత్తు కోసం రూ.23 కోట్లు అవసరమవుతాయని అధికారులు తేల్చారు. ఇందులో 22 చెరువులు తాత్కాలిక మరమత్తు చేశారు. ఇంకా 48 చెరువులకు కొలతలు వేస్తున్నా ప్రస్తుతానికి 26 చెరువులకు ఎస్టిమేషన్స్ పూర్తయ్యాయి.

తీవ్రంగా ధ్వంసమైన రోడ్లు, బ్రిడ్జిలు, కాల్వర్టులు..



భారీ వర్షాల మూలంగా మహబూబాబాద్ జిల్లాలో ప్రధానంగా రోడ్లు, వంతెనలకు భారీ నష్టం వాటిల్లింది. జిల్లాలో 51 రోడ్లకు సంబంధించి 189 కిలోమీటర్ల మేర నష్టం వాటిల్లినట్టు ఆర్అండ్‌బీ అధికారులు తేల్చారు. ఇందులో 189 కిలోమీటర్ల మేర రోడ్ల తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.6.03 కోట్లు అవసరమని తేల్చారు. ఈ రోడ్లను శాశ్వత మరమ్మతుల కోసం రూ.177.70 కోట్లు అవుతుందని అంచనా వేశారు. అలాగే 4 బ్రిడ్జిలు ధ్వంసం అయ్యాయని, వాటి తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.33లక్షలు, పూర్తిస్థాయిలో మరమ్మతులకు రూ.98 లక్షలు అవసరమని అధికారులు తేల్చారు. మొత్తం ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలోని రోడ్లు, బ్రిడ్జిల తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.6.36 కోట్లు, పూర్తిస్థాయిలో మరమ్మతుల కోసం రూ.178.68 కోట్లు అవసరమని అధికారులు నివేదికలు రూపొందించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని 95 రోడ్లు, 45 కల్వర్టులు దెబ్బతినగా.. తాత్కాలిక మరమ్మతు కోసం రూ.3.05 కోట్లు, పూర్తిస్థాయి మరమ్మతు కోసం రూ.60 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేశారు. ఇలా వివిధ శాఖలకు సంబంధించి నష్టం అంచనా రూ.1000 కోట్లు ఉంటుందని అంచనా. జిల్లాలో పశుసంపదకు తీరని నష్టం వాటిల్లింది. 178 మంది రైతులకు చెందిన 11,663 పశువులు మృత్యువాత పడ్డాయి.

కేంద్ర బృందానికి అధికారులు నష్ట నివేదకలు ఇచ్చారా?

185 పాఠశాలలకు, పశుసంపదకు తీరని నష్టం

భారీ వర్షాల మూలంగా జిల్లాలోని 185 పాఠశాలలకు నష్టం వాటిల్లినట్టు అధికారులు తేల్చారు. మరిపెడ మండలం చెల్లంచర్ల గ్రామంలో బిల్డింగ్ పై పెచ్చులు కూలిపడ్డాయి. కేసముద్రం మండలం స్టేషన్ కే సముద్రం గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ కూలింది. కేసముద్రం ఎంఆర్సీలో నీళ్లు వచ్చి కంప్యూటర్లన్నీ తడిసి పనికిరాకుండా పోయాయి. గూడూరు మండలం ఎంఈఓ కార్యాలయంలో స్లాబ్ కూలింది. వివిధ పాఠశాలల్లోకి నీళ్లు వచ్చి విద్యార్థుల పుస్తకాలు, బ్యాగులు పూర్తిగా తడిసిపోయాయి. పాఠశాల ఎండీఎం వంటశాలలోకి నీళ్లు వచ్చి నిత్యాసర సరుకులు, బియ్యం తడిసిపోయాయని అధికారులు నివేదికలు రూపొందించగా.. నష్టం అంచనా వేయాల్సి ఉంది.

వరద బాధితులను ఆదుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



భారీ వర్షాల మూలంగా జిల్లాలో నష్టపోయిన బాధితులందరిని ఆదుకోవాలని, జరిగిన నష్టం ఎంతో తేల్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కోరారు. గురువారం పార్టీ అనుబంధ సంఘం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో వరదబా ధితులు 25 కార్మిక కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలోనే భారీగ వరద నష్టం వాటిల్లిందని అన్నారు. మహబూబాబాద్ పట్టణంలో బంధం చెరువు వరదతాకిడికి రోడ్డు తెగి పరిసర చిరు వ్యాపారుల డబ్బాలు, ఇండ్లు కూలిపోయాయని అన్నారు. కట్టుబట్టలతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడిన పరిస్థితి ఉందన్నారు. పది రోజులైనా ప్రభుత్వలా సాయం అందలేదన్నారు. రెక్క ఆడితే కడుపు నిండే కార్మికుల కోసం సీఐటీ యూ సాయమందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. ముంపు బాధి తులకు ప్రతి కుటుంబానికి రూ.50,000 ఇవ్వాలని కోరారు. వరద నష్టం సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. హెల్త్ సెంటర్లు ఎక్కువగా పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, జిల్లా కోశాధికారి సమ్మెట రాజమౌళి, పట్టణ కన్వీనర్ కుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం పాపారావు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాస్ ఆఫీస్ కార్యదర్శి మచ్చ వెంకన్న పాల్గొన్నారు.

రూ.10వేలకోట్ల వరద సాయం అందించాలి

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ భారీ ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్



ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో జరిగిన నష్టానికి కేంద్ర మోడీ ప్రభుత్వం వెంటనే జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రానికి రూ.10వేల కోట్ల ఆర్థిక సాయం అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి డి మాండ్ చేశారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ సారథి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 8 మంది ఎంపీలు 8మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి బీజేపీ చేసిందేమీ లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి నెల రోజులపాటు ఆహార పదార్థాలు అందించాలని కోరారు. ఇసుకమేటు వేసిన పంట పొలాలను పంటలు పండేలా చేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకో వాలని అన్నారు. జిల్లాలో వరద నష్టం ఎంత జరిగిందో అధికారులు ప్రకటిం చాలని కోరారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారథి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వరిపల్లి వెంకన్న వొమ బిక్షపతి, తండ సందీప్ చొప్పరి శేఖర్ కరణం రాజన్న జంపాల వెంకన్న, బాలకష్ణ, బైస స్వామి వెలుగు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన మత్స్య సొసైటీలను ఆదుకోవాలి

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం

నవతెలంగాణ -మరిపెడ

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులకు గండ్లు పడి నీళ్లతో పాటు చాపలు కొట్టుకపోయాయని, మత్స్య సొసైటీకి తీవ్రమైన నష్టం జరిగిందని మత్స్య సొసైటీలను ఆదుకోవాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు కోరారు. గురువారం మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ మరిపెడ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో మరిపెడ, గూడూరు, మండలాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు సమావేశమై మాట్లాడారు. గత సంవత్సరం చేపలు పట్టుటకు అణువుగా లేక మత్స్య కార్మికులు నష్టపోయారని, మళ్లీ ఇప్పుడు భారీ వరదలకు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. మత్యకారులకు కూడా నష్టపరిహారం చెల్లించాలన్నారు. ముదిరాజ్ సంఘాల ఐక్యతకు హైదరాబాద్ నివాసి పృథ్విరాజ్ ముదిరాజ్ పంపించిన వాహన స్టిక్కర్స్‌ను అన్ని గ్రామాలకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి పిట్టల ధనుంజయ ,మహబూబాబాద్ జిల్లా మత్స్య పారిశ్రామిక ప్రమోటర్ మారబోయిన వెంకటేశ్వర్లు గూడూరు మండల అధ్యక్షులు గంగారబోయిన శ్రీను, జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి గంగారబోయిన రమేష్. సొసైటీ అధ్యక్షులు దుస్స నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

‘ఏచూరి’ మృతి పట్ల జిల్లా కమిటీ సంతాపం

ప్రజా ఉద్యమాలు నిర్మించడంలో దిట్ట : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



విద్యార్థి దశ నుంచి జాతీయ కార్యదర్శి వరకు ప్రజా ఉద్యమాలు నిర్మించడంలో పార్లమెంటరీ ఉద్యమాలు చేపట్టడంలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి దిట్ట అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు గురువారం. సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సంతాపం ప్రకటించింది. మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. 2018లో మహబూబాబాద్ అసెంబ్లీ తరఫున బీఎల్పీ అభ్యర్థిగా పోటీ చేసిన బానోత్ మోహన్‌లాల్ గెలుపు కోసం మానుకోటలో బహిరంగ సభలో పాల్గొన్నారని అన్నారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి చనిపోయే వరకు వామపక్ష భావాలతోనే ముందుకు సాగారని అన్నారు. ప్రజా ఉద్యమాల్లో పార్లమెంటరీ ఉద్యమాల్లో ఆయన ఎప్పుడు ప్రజల పక్షామే వహించారని అన్నారు. కార్మిక, కర్షక ఉద్యమాల వానిని వినిపించి అనేకసార్లు ఉత్తమ పార్లమెంటేరియన్‌గా నిలిచారని కొనియాడారు. పేదల ఐక్యత కోసం కుల, మత వైశ్యామ్యాలు లేని సమాజం కోసం కృషి చేశారని అన్నారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని, కమ్యూనిస్టు భావజాల ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిరంతరం పనిచేశారని అన్నారు వారి మృతి సీపీఐ(ఎం), భారత ప్రజానీకానికి తీరని లోటు అన్నారు. పార్టీ కార్యకర్తలు అంతా ఆశయ సాధన కోసం కట్టుబడి ఉండాలని కోరారు.

ఏచూరి సంతాప సభ

అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐ(ఎం) ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి మహబూబాబాద్ జిల్లా పార్టీ తరఫున ఘనంగా నివాళులర్పించారు. గురువారం పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు ఏచూరి చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. సాదుల శ్రీనివాస్, కేజీకెఎస్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ మాట్లాడారు. సీతారాం ఏచూరి పార్టీ జాతీయ కార్యదర్శిగా రెండుసార్లు రాజ్యసభ సభ్యులుగా సేవలో అందించారని అన్నారు. అనారోగ్యంతో ఢిల్లీలో ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు.

పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న, అలువాల వీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాం నాయక్. కుంట ఉపేందర్, కుర్ర మహేష్, దుడ్డెల రామ్మూర్తి. రావుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాస్, గౌని వెంకన్న, బూర్గుల లక్ష్మణ్, ఎండీ రజాక్, మచ్చ వెంకన్న, అచ్చ నగేష్, కిషన్ శాఖ కార్యదర్శి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





బయ్యారం : ఏచూరి మృతిపట్ల సీపీఐ(ఎం) మండల కమిటీ సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పార్టీ స్థూపాలపై, పార్టీ కార్యాలయంపై ఉన్న జెండాలను అవగతం చేసి, ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. జిల్లా నాయకులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి ఆశయాలు కొనసాగించాలి

నెల్లికుదురు : సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలని పార్టీ మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మృతి భారతదేశానికి జాతీయస్థాయిలో తీరని లోటు అన్నారు. సీతారాం ఏచూరి పోరాటాలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వెంకన్న ఐలేష్, ఉప్పలయ్య, శ్రీను, రాములు పాల్గొన్నారు

గార్ల: సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆదర్శ పార్లమెంటేరియన్ సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఉద్యమానికి తీరని లోటు అని పార్టీ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. ఏచూరి చిత్ర పటానికి స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో గురువారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సీతారాం ఏచూరి సేవలను కొనియాడారు. పార్టీ జిల్లా, మండల నాయకులు భూక్య హరి, కె ఈశ్వర్ లింగం, విపి వెంకటేశ్వర్లు, ఎ సత్యవతి, ఎ వీరాస్వామి, కె రామకృష్ణ, ఎ రామకృష్ణ, ఎస్ నాగరాజు, జి వీరభద్రం, ప్రవీణ్, టి రామకృష్ణ, ఎం అశోక్, బిక్షం, కోటయ్య, రాము, తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ మీటర్లు ఇవ్వాలి : ఎమ్మెల్సీ

నవతెలంగాణ-మహబూబాబాద్



అర్హులైన పేదలందరికి విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ తక్కెళ్ళ పెల్లి రవీందర్‌రావు కోరారు. గురువారం బీఆర్ఎస్ బృందంతో కలిసి విద్యుత్‌శాఖ ఎస్ఈ నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడారు. 'పేదల ఇండ్లకు విద్యుత్ మీటర్లు' మంజూరు పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, నిబంధనల పేరిట ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని అన్నారు. ప్రజా ఆమోదయోగ్యంగా ఉండే నిబంధనలు సడలించాలని కోరారు. ఈ పథకం గడువు ఈ నెల 15తో ముగుస్తుందని, లబ్ధిదారులను గుర్తించి వారికి మీటర్లు అందించాలని కోరారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో తక్షణమే అధికారులు కాలనీలలో పర్యటించి లబ్దిదారులను గుర్తించి 48 గంటల్లో మీటర్లు ఇవ్వాలని కోరారు. ఈనెల 17వ తేదీ నుంచి చేపట్టే ప్రజాపాలన కార్యక్రమంలో మీటర్లు పొందిన వారంతా గృహ జ్యోతి పథకంలో ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అధికార పార్టీ నాయకులు కొద్దిమంది ఈ పథకాన్ని తమ జేబు పథకంగా మార్చుకోవడం కోసం యత్నిస్తున్నారని అన్నారు. ట్రాన్స్కో అధికారులతో కుమ్మక్కై పథకాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 2వేల అనధికార కనెక్షన్లను రెగ్యులర్ చేస్తే అదనపు ఆదాయం విద్యుత్ శాఖకు సమకూరుతుందని అన్నారు. కొంతమంది అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యంగా పేదలకు విద్యుత్ మీటర్లు రాకుండా అడ్డుకోవడం సరికాదని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్లు మార్నేని శ్రీదేవి రఘు, ఎడ్ల వేణు, నాయకులు రవికుమార్, శ్రీనివాస్, కిరణ్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లా : ఎమ్మెల్సీ

నవతెలంగాణ-గార్ల



రాంపురం సమీపంలో ఉన్న పాకాల ఏటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరనున్నట్లు ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. గురువారం స్థానిక పాకాల ఏటి చెక్ డ్యాంను పరిశీలించారు. తక్కువ ఎత్తులో ఉన్న చెక్ డ్యాం వరదల కారణంగా వరదనీటి ప్రవాహం అధికంగా ఉండటంతో ఈ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఈ ప్రాంత ప్రజలు రెండు, మూడు నెలల పాటు రహదారి కష్టాలు పడుతున్నారని అన్నారు. చెక్ డ్యాం సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, బైరి రమేష్, యం.నరసయ్య, అంబటి శ్రీను, గోపగాని శంకర్ రావు, రాజేందర్, మాజీ లెక్చరర్ నాగేందర్, మాజీ టీఎన్జీవో ఖమ్మం జిల్లా నేత కూరపాటి రంగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రమ్మకు ఘన నివాళి

సోమయ్యకు ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పరామర్శ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ప్రస్తుత సీపీఐ(ఎం) ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య సతీమణి సూర్నపు సావిత్రమ్మకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, బీఆర్ఎస్ నేతలు ఘనంగా నివాళులర్పించారు ఇటీవల సావిత్రమ్మ అనారోగ్యంతో మృతిచెందగా గురువారం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ బృందం సోమయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రజా పోరాటాలు మహిళా సంఘం ఉద్యమాలు గుడిసెల పోరాటాలలో సావిత్రమ్మ స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. సావిత్రమ్మ మృతి మహిళా ఉద్యమాలకు తీరని లోటుల అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న బానోత్ రవికుమార్ ఎడ్ల వేణుమాధవ్ మంగళంపెల్లి కన్నా, తేళ్ల శ్రీను మార్నేని రఘు, మార్నేని కిరణ్, పుచ్చకాయల రామకృష్ణ మంగళంపెల్లి రాజ్ కుమార్, మడత వెంకన్న పాల్గొన్నారు.

ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి : డీఈఓ



నవతెలంగాణ-గూడూరు

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని డీఈఓ వి రాజేశ్వర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం మండలంలోని తీగలవేణి, అయోధ్య పురం జెడ్పీహెచ్ఎస్, గూడూరు జెడ్పీపీఎస్ బాలుర పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులను, విద్య బోధన విధానాన్ని, మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు అనంతరం డీఈవో మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల పదవ తరగతి విద్యార్థులను ఎస్ఎస్సీ పరీక్షలకు సన్నద్ధం చేయడానికి ఇప్పటినుండే ప్రణాళికగా ముందుకు వెళ్లాలని అన్నారు. చాలా రోజుల నుండి హాజరు గాని విద్యార్థులు ఉంటే వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రణాళిక బద్ధంగా బోధన చేయాలన్నారు. డీఈవోగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారి పాఠశాలకు రావడంతో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసీజీ ఈ మందుల శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు ఫరూకూ, రవికుమార్, సదాశివ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు నిలిపేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో సత్వరమే వైద్య సాయంగా ప్రథమ చికిత్సలను అందిస్తున్న ఆర్ఎంపి, పిఎంపీలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చేయబడుతున్న దాడులను ఆపేయాలని నెక్కొండ మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ దొనికిన సారంగపాణి అన్నారు.



నెక్కొండ మండలంలో గత నాలుగు రోజులుగా ఆర్ఎంపి, పిఎంపీలు వైద్య సేవలు బంద్ చేసి నిరసన తెలుపుతున్న క్రమములో గురువారం పలువురు నేతలతో కలిసి ఆర్ఎంపి, పిఎంపీలకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో వాగ్యానాయక్, మునిగే ప్రకాశం, మనుబోతుల మల్లయ్య డి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి , ఆర్ఎంపీల సంఘం డివిజన్ సభ్యులు వేణుగోపాల్ ,మండల అధ్యక్షులు కుడికాల కుమారస్వామి, భక్తిశంకర్, బానోత్ రవి, సతీష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు జిపి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సంఘీభావం

ఆర్ఎంపిలు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు నిలిపేసి నిరసన తెలుపుతున్న క్రమంలో వారికి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పర్వతగిరి : ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నిరసిస్తూ మండల కేంద్రంలో గురువారం అల్లూరి సీతారామరాజు సెంటర్ నుండి తహశీల్దారు కార్యాలయం ఆ సంఘం నేతల ఆధ్వర్యం లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్‌కు మెమొరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు గోక యాకంబరం, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, భిక్షపతి, లింగమూర్తి, సంపత్, మహేందర్, అశోక్, శ్రీధర్, నర్సయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : ఆర్ఎంపీ, పిఎంపిలపై మెడికల్ కౌన్సిల్ సభ్యులు వైద్య అధికారులు దాడులు నిర్వహించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆర్ఎంపి మండల అధ్యక్షుడు ఊటుకూరి చక్రపాణి అన్నారు. ఆర్ఎంపీలపై దాడులు నిలిపివేసి ఆర్ఎంపీలకు శిక్షణ ఇప్పించేలా ప్రభుత్వానికి స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ ద్వారా మండల ఆర్ఎంపి, పి.ఎం.పి డాక్టర్లు వినతిపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపి,పి.ఎం.పి, స్వామినాథ్, నరేష్‌గౌడ్, వెంకటేశ్వరరావు, రామాచారి, మనోహర్, కుమారస్వామి, శ్రీనివాస్, మహేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే మంజూరు చేయాలి

యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు మర్రి అన్నాదేవి

నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్లో ఉన్న డీఏలను వెంటనే మంజూరు ప్రకటించాలని యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు మర్రి అన్నాదేవి అన్నారు. మండలంలోని నారపక్కపేట, మేడపల్లి, కన్నరావుపేట పాఠశాలలో నిర్వహించిన టీఎస్ యుటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.



రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, స్కూల్ గ్రాండ్స్‌ను మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల పోస్టుల పదోన్నతులకు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్ల నియామక ఉత్తర్వులు ఇవ్వాలని, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంపై ఉద్యోగ ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, కానీ ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం డీఏలు కూడా ప్రకటించకపోవడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సయ్యద్ అబ్దుల్ రవూఫ్, మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రాజిరెడ్డి, కత్తి కుమారస్వామి, మండల మాజీ అధ్యక్షుడు నాంపల్లి రాజయ్య, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణపతి నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

-ఎస్సై సిహెచ్ రఘుపతి

నవతెలంగాణ-ఖానాపురం

గణపతి నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎస్సై సిహెచ్ రఘుపతి అన్నారు. ఈ సందర్భంగా వారు ఎంపీడీవో ఈగల భారతి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు.



అనంతరం వారు మాట్లాడుతూ.. గణపతి నిమర్జనం ప్రశాంత వాతావరణం జరగాలని అన్నారు. నిమర్జన స్థలంలో వీధిలైట్లు, పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ప్రజలు, భక్తులు అధికారులకు సహకరించేలా పంచాయతీ కార్యదర్శులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం రంగాపురం, బుధరావుపేట, అశోక్ నగర్ గ్రామాలలో నిమజ్జన స్థలాలను అధికారులతో పరిశీలించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు అబేదా బేగం, స్రవంతి, మాలతి, సుప్రజ, కల్పన, అనిత, శ్యామల, దోమల రజిత, సురేష్, యుగేందర్, బాలు, భరత్, రాంబాబు, సుధాకర్‌లతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యంతరాలు వుంటే వెంటనే తెలపాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ముసాయిదా ఓటరు జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో 20/02/ 2024 అసెంబ్లీ ఓటర్ మాతక ద్వారా వార్డు వారిగా విభజించబడిన గ్రామపంచాయతీ ముసాయిదా ఓటరు జాబితాను శుక్రవారం అన్ని గ్రామ పంచాయతీలలో ప్రచురణ చేయబడునట్లు తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో పంచాయతీ కార్యదర్శులను సంప్రదించగలరన్నారు.

ఆర్‌సీఓకు శుభాకాంక్షలు


నవతెలంగాణ-పర్వతగిరి

మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకులాల పాఠశాల వరంగల్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారిగా (ఆర్‌సిఓ) నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజ్ కుమార్‌ను జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని అందజేశారు.

వినాయక నిమజ్జన స్థలాల పరిశీలన

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వినాయక నిమజ్జనాలపై గురువారం ఎంపీడీవో నరసింహమూర్తి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించిన మండల అధికారులు మండల కేంద్రంలోని పెద్ద చెరువు, మండలంలో వినాయక నిమజ్జన చెరువుల స్థలాలను పరిశీలించారు.



అనంతరం తాసిల్దార్ ముప్పు కృష్ణ, ఎస్సై ప్రశాంత్ బాబు మాట్లాడుతూ భారీ వర్షాలతో చెరువులన్నీ నిండు కుండలా ఉన్నాయి. నిమజ్జనం చేసే సమయంలో ఈత వచ్చినవారే చెరువులోకి దిగాలని, నిమజ్జన ప్రాంతాలలో విద్యుత్ శాఖ అధికారులు లైట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. వినాయక నిమజ్జనాలను రాత్రి ఎనిమిది గంటల వరకే పూర్తి చేసే విధంగా వినాయక భక్తులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, రజిత, లైన్మెన్ హుస్సేన్, మండల ముదిరాజ్ సంఘం నాయకులు దాన సాంబయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ-నల్లబెల్లి

నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ ముప్పు కష్ణను మండలంలోని రేషన్ డీలర్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాను కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల జిల్లా అసోసియేట్ ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి లీల దామోదర్, మండల అధ్యక్షుడు యారా మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం, బతుకమ్మ, దసరాకు ఏర్పాట్లు

పలు అంశాలపై మున్సిపల్ కౌన్సిల్ తీర్మానాలు

నవతెలంగాణ-నర్సంపేట



గణేష్ నిమజ్జనంకై అన్ని ఏర్పాట్లను చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ అన్నారు. గురువారం చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో పలు ఏజెండా అంశాలపై చర్చించారు. గణేష్ నిమజ్జనం, బతుకమ్మ, దసరా వేడుకల కోసం రై.24.89 లక్షలు, ఆస్తి పన్నుల వసూళ్లకై హ్యాండ్ హెల్త్ మిషన్స్ కొనుగోలు, తైబజారు(పశువుల రహదారి, మేకలు, గొర్రెల రహదారి, గంప చీటి, కమేలా) సీల్డ్ టెండర్‌ల కొటేషన్ రేటు పరిశీలనపై చర్చించి ఆమోదించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఈసంపెల్లి జోనా తదితర కౌన్సిలర్‌లు దేవోజు తిరుమల, జుర్రు రాజు, రాయిడీ కీర్తి, నాగిశెట్టి పద్మ, మినుముల రాజు, ఎండీ.పాషా, రుద్ర మల్లీశ్వరీ, ఎలగంటి విజయ్ కుమార్, ఓర్సు అంజలి, బత్తిని రాజేందర్, పెండెం లక్ష్మీ, ములకల వినోద, వేముల సాంబయ్య, దార్ల రమాదేవి, కోఆప్షన్ సభ్యులు కొంకిస జ్ఞాన్ సాగర్, నాయిని సునిత, పరికి జ్యోతి, ఏఈ కే.రాజేష్, టీవో రామకృష్ణ, అకౌంటెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

ఎంపీ బలరాంనాయక్

భారీ వర్షాల వల్ల మతి చెందిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రజా సంక్షేమమే మా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. జిల్లాలో పలు అభివద్ధి కార్యక్రమాల పర్యటనలో భాగంగా గురువారం తాడ్వాయి మండలంలో విస్తతంగా పర్యటించారు. గత కొద్దిరోజుల క్రితం భారీ వర్షాల కారణంగా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామంలో పిడుగుపాటు వలన మరణించిన పుట్ట మహేష్ భార్య పుట్ట స్వరూపకు రూ.5లక్షల చెక్కును, కాల్వపల్లి గ్రామంలో వరదలో చిక్కుకొని మరణించిన జెర్రిపోతుల మల్లికార్జున్ భార్య భారతికి రూ.5లక్షల చెక్కును మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీలదార్ రవీందర్, సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరరావు, బీరెల్లి మాజీ సర్పంచ్ బెజ్జూర్ శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆషాడం మల్లన్న తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభించిన సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని 163వ జాతీయ రహదారి నుండి ఫ్రూట్ ఫారం విలేజ్ వరకు కోటి 86 లక్షల వ్యయంతో నిర్మించిన బిటి రహదారి నీ పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) గురువారం ప్రారంభించారు. పాత నాగారం (నేతాజీ నగర్) 66 లక్షలు వ్యయంతో నిర్మించిన బిటి రహదారిని కూడా ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివద్ధికి కట్టుబడి ఉందని అందుకే మారుమూల గ్రామాలకు ఉత్తమ రహదారి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి రంగంలోనూ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించి అభివద్ధి పదాన నిలుపుతున్నామని అన్నారు.

బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు పంపిణీ

భారీ వర్షాల వల్లకర్లపల్లి గ్రామ శివారులోని టేకులగూడెంకు చెందిన మాడ్వి ఎడుమయ్య పిడుగు పాటు వలన మరణించారు. మతిని భార్య మాడ్వి సునీతకు రూ.5లక్షల రూపాయల చెక్కును ఎంపీ బలరాంనాయక్, కలెక్టర్ దివాకరటీఎస్‌తో కలిసి మంత్రి సీతక్క అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్‌రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీతక్కకు విజ్ఞప్తి

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంత్రి సీతక్కకు గురువారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మోడెం సారంగపాణి ఆధ్వర్యంలో పాత్రికేయులు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సారంగ పాణి మాట్లాడుతూ మండలంలోని జర్నలిస్టులు 25ఏండ్ల పైబడి పనిచేస్తూ ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేత కూడా ఏలాంటి సహకారం అందక ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ కుటుంబాలను నెట్టుకొస్తున్నారని అన్నారు. గతంలో కూడా హామీ ఇచ్చినప్పటికీ నెరవేరక ఇప్పటివరకు ఆశతో అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి పాత్రికేయ వత్తిలో కొనసాగుతున్నారని అన్నారు. ఇప్పటికే కొందరు ఆర్థిక, అనారోగ్య కారణాలతో మతి చెందడం జరిగిందని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు అనే ఆశయం తప్పక నెరవేరుతుంది అన్న అంశంపై కోటి ఆశలు పెట్టుకున్నారని అన్నారు. మంత్రి సీతక్క స్పందిస్తూ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అన్ని మండలాల పాత్రికేయులకు ఇల్లు స్థలాలు ఇచ్చేలా ప్రక్రియను ప్రారంభించాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు అంకం వినయ్ కుమార్, కార్యదర్శి సామా బుచ్చిరెడ్డి, కోశాధికారి బత్తిని వెంకట్, పగడాల వాసు రెడ్డి, జన్నారపు రమేష్, నర్రా రఘు వీర్, వేముల సతీష్, గుండెబోయిన అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డీఎంహెచ్‌వో తనిఖీ

నవతెలంగాణ ఎఫెక్ట్



నవతెలంగాణ-మంగపేట

'వైద్యం చేయడం లేదని పేషంట్ల ఆందోళన' అనే శీర్షికన గురువారం 'నవతెలంగాణ' దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి ములుగు డీఎంహెచ్‌ఓ అప్పయ్య స్పందించారు. గురువారం మంగపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీఎంహెచ్‌వో ఉదయం 10:40 నిమిషాలకు ఆసుపత్రికి వచ్చిన సమయంలో మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు విధుల్లో లేదు. అప్పయ్య తనతో పాటు తీసుకువచ్చిన మరో ఇద్దరు వైద్యులతో కలిసి రోగులకు వైద్య పరీక్షలు జరిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు మూడు రోజులుగా మంగపేట ఆరోగ్య కేంద్రంపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులతో పాటు పత్రికల్లో వచ్చిన వార్తలను చూసి ఆసుపత్రి తనిఖీ చేసినట్లు వెల్లడించారు. వత్తి ధర్మాన్ని విస్మరించి విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని, ప్రక్షాళన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగపేట ఆరోగ్య కేంద్రంలో పరిపాలన సంబంధమైన లోపాలను గుర్తించామని, వాటిని సరిదిద్దుతామని తెలిపారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దష్టిలో కూడా ఉందని, మరో వారం రోజుల్లో కలెక్టర్ ఆదేశాల మేరకు విధానపరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు. ఆర్ఎంపీ వైద్యులు తమ అర్హతకు మించిన వైద్యం చేయ కూడదని తెలిపారు. ఈ విషయంలో వారు నిబంధనల మేరకు సక్రమంగా పనిచేసేలా ఆదేశాలిస్తున్నట్లు తెలిపారు.రక్త పరీక్ష కేంద్రాల నిర్వహకులు ధరల పట్టికను తమ పరీక్ష కేంద్రాల ముందు విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

పరిశీలనతోనే సరిపెడతారా.. చర్యలు ఏమైనా ఉంటాయా..?

మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి అప్పయ్య ప్రజల నుంచి పలు ఫిర్యాదులు ఎదుర్కొన్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. పలుమార్లు సంబంధిత శాఖ ఉన్నతాధికారులు మండలానికి వచ్చి ఆసుపత్రులను ఆర్.ఎం.పి క్లినిక్‌ను, రక్త పరీక్ష కేంద్రాలను పరిశీలించి వెళ్లిపోవడమే సరిపోతుంది. కానీ చర్యలు తీసుకోవడం కనిపించడం లేదు. ఈసారి కూడా పరిశీలనతోనే సరిపుచ్చుతారా లేదా చర్యలు తీసుకుంటారా అని మండల ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

మున్సిపల్ కార్మికులను ఆదుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట

మున్సిపాలిటీ కార్మికులకు పనిచేస్తున్న సమయంలో ప్రమాదాలు ఎదుర్కొన్న కార్మికులకు ఉద్యోగ భద్రత, ఆర్థిక సహాయం చేయాలని సీఐటీయు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్ కోరారు. గురువారం మున్సిపల్ కార్మికులు సీఐటీయు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ విధులు చేపడుతున్న క్రమంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. పగలు రాత్రి సమయాలలో పనిచేస్తుండగా ప్రమాదాల భారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నెలసరి జీతం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మిక కుటుంబాలకు ఆపదలో ఆసుపత్రిలో సరైన చికిత్స అందని పరిస్థితి ఉందన్నారు.



మరో వైపు కార్మికులకు ఉద్యోగ భద్రత, ఆర్థిక అవసరాలకు మున్సిపాలిటీ నుండి సహకారం లేనటువంటి పరిస్థితి ఉందన్నారు. ఈ తరుణంలో కార్మికులు అప్పులు చేసి ఆసుపత్రిలో వైద్యం చేసుకోవల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు.అదే మున్సిపాలిటీ నుండి సహాయం చేస్తే కార్మికులకు భరోసాగా ఉంటుందన్నారు. పని వేళల్లో అనారోగ్యం పాలైన కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వడంతో పాటు మెరుగైన వైద్యం కోసం రూ.50వేలు ఆర్థిక సాయం అందించాలని, అంగవైకల్యమైన కార్మికులకు రూ. లక్ష ఆర్థిక సహాయంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మరణించిన కార్మికులకు రెండు రూ.2లక్షల ఆర్థిక సహాయంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాల న్నారు. మున్సిపాలిటీ నుంచి కార్మికులకు ఆర్థిక సహాయంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించడానికి ఎమ్మెల్యే చొరువ చూపాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ కచ్చితంగా ఈ సమస్యను మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి అమలు చేసేలా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిలపాక యశోద, మదాసి కొమురయ్య, గొర్రె సాంబయ్య, మైసి గోపి, బాబు, జెట్టి రాములు బుర్రి ఉమా, హర్షం ఉపేంద్ర, ఇల్లందుల ఎల్లమ్మ, తాండ్ర సుగుణ పాల్గొన్నారు.

ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలి

- మత సామరస్యానికి ప్రతీక గణపతి ఉత్సవం

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని గణనాధుని ప్రార్థించినట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంతో పాటు పాణ్య నాయక్ తండా, కిష్టపురం, వాంకుడోత్ తండా, పోతిరెడ్డి పల్లి, కాట్రపల్లి, బురహన్ పల్లి, తేటేకుంట తండా, కొండూరు, తిర్మలాయపల్లి, గన్నారం, జెతురాం తండా గ్రామాల్లో గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా వివిధ రూపాలలో కొలువుదీరిన గణనాథులను సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టాగా అర్చకులు పూర్ణకుంభలతో, మహిళలు కోలాట నత్యాలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని కోరారు. వర్షాలు రావడంతో సాగుకు పుష్కలమైన నీరు రావడం సంతోషకరమన్నారు. ప్రజలు బాగుంటేనే దేశం అభివద్ధి పథంలో ముందుకు వెళుతుందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, నాయకులు మాచర్ల ప్రభాకర్, గోవర్ధన్‌రెడ్డి, నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అఫ్రోస్ ఖాన్, ఉల్లంగుల నర్సయ్య, యాదగిరి, గబ్బెట బాబు, చిర్ర ఎల్లయ్య, కుందూరు రాంరెడ్డి, గిరిగాని రాజు, మహమూద్, కోతి కళ్యాణ్, విజయ్ పాల్గొన్నారు.



అక్రమ డిప్యూటేషన్లను నిలిపేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఏజెన్సీ ప్రాంతాలలో సర్వీసు చేస్తున్న ఉపాధ్యాయులను మంగపేట, ఏటూరునాగారం, వాజేడు, కన్నాయిగూడెం, వెంకటాపురం మండలాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను జిల్లా అధికార యంత్రం ములుగు జిల్లా కేంద్రానికి అక్రమంగా డిప్యూటేషన్‌పై తీసుకువచ్చేలా ఉందని, వెంటనే వాటిని నిలిపేయాలని డిమాండ్ చేశారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యాబోధన అందకుండా చేసేలా అక్రమ డిప్యూటేషన్ ప్రక్రియ ఉందన్నారు. వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ చదువు చెప్పే ఉపాధ్యాయులు అక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆందోళన పోరాటాలు ధర్నాలు, చేస్తామని హెచ్చరించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేయాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేయాలని స్థానిక ఎస్సై తాజొద్దీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం ఆవరణలో ఎస్‌బీఐ, ఆర్ఎస్ఈటీఐ ఆధ్వర్యంలో మగ్గం శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు.



ఈ సంర్భంగా 70మంది మహిళలకు ఎస్సై మగ్గం స్టాండ్‌లను స్వతహాగా కొనుగోలు చేసి బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితం కావద్దన్నారు. వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి సమాజంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఎన్ని సమస్యలు ఎదురైన ఎదుర్కొని ముందుకు సాగాలని కోరారు. అనంతరం ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్‌బీఐ, ఆర్ఎస్ఈటీఐ ద్వారా జూట్ బ్యాగుల తయారీ శిబిరం కూడా మరికొద్దిరోజుల్లో చేపటబోతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి అలువాల శ్రీనివాస్, జిల్లా బీసీ సెల్ నాయకురాలు రాణి, ఆలయ కోశాధికారి వెంకట్రావు, సహాయ కార్యదర్శి గంజి రమేష్, తిరుపతి, ట్రైనర్ సజన, రజిత పాల్గొన్నారు.

జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్

మండలంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-తాడ్వాయి

జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ అన్నారు. గురువారం మండలంలోని వెంగళాపూర్, నార్లాపూర్, మేడారం, ఉరట్టం, కన్నెపల్లి, కామారం, ఇందిరానగర్ కేజీబీవీ, తాడ్వాయి పాఠశాలల్లో ఎస్టీయు, తాడ్వాయి మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.




ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ మాట్లాడుతూ 317 జీవో కారణంగా తాము స్థానికత కోల్పోయామని, తమ కుటుంబాలకు దూరమయ్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం వేసిన సబ్ కమిటీ వేగంగా స్పందిస్తున్నప్పటికీ, అధికారులు తాత్సారం చేస్తున్నారని ఆవేదన చెందారు. గతంలో జరిగిన కేటాయింపులు ఆధారంగా పరిశీలించి త్వరితగతిన స్థానిక జిల్లాలకు పంపించేలా కషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కార మార్గం చూపించి, వారికి న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోలం క్రిష్ణయ్య, తాడ్వాయి మండల శాఖ అధ్యక్షుడు కందిక రాజు, ప్రధాన కార్యదర్శి జన్ను శ్యామ్సన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సతీష్, స్రవంత్, సుజాత కార్యవర్గ సభ్యులు సమ్మయ్య, రహీం పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పోషణ మాసం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్‌లో గురువారం జీపి లెవెల్ జాతీయ పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నెల సెప్టెంబర్ 1 నుండి 30వరకు నిర్వహిస్తున్నట్లు, జాతీయ పోషణ మాసం ప్రత్యేక డ్రైవ్ జరగనున్నట్లు అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి సురేంద్ర సమ్మక్క తెలిపారు.



పోషణ మాసం సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణి తన ప్రసవ సమయం వరకు 12 నుండి 14 కేజీలు పెరగాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు జరిగేలా చూడాలన్నారు. ప్రతి ఒక్క గర్భిణీ నాల్ హెల్త్ చెకబులు చేయించుకోవాలని ప్రతినెల గర్భిణీలు బరువులు, అంగన్వాడి సెంటర్లో చూసుకోవాలన్నారు. చిరుధాన్యాలు, పంపు ధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పిండి పదార్థాలు, కొవ్వు పదార్థాలు, పాలు, గుడ్లు కచ్చితంగా తీసుకుంటే ఐరన్ లోపం నివారించగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాటాపూర్ మాజీ సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ, అంగన్వాడి టీచర్లు కురెందుల సమ్మక్క, నిర్మల, వెంకట్ లక్ష్మి, శ్రీకళ, కాటాపూర్ గ్రామపంచాయతీలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాల, అంగన్వాడి టీచర్లు, గర్భవతులు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

వర్షాల వల్ల నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి

నవతెలంగాణ-వరంగల్

భారీ వర్షాల వల్ల నష్టపోయిన వారికి వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా మేకల రవి మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలు, వాగులు తెగి పంట పొలాలు మొత్తం మునిగి ఇసుక దిబ్బలు చేరుకొని భారీ మొత్తంలో పంట నష్టం జరగడం వల్ల రైతులు విపరీతంగా నష్టపోయారని, వారికి ఎకరాకు రూ30వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు కూలిపోయిన వారందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. మృతి చెందిన వారి కుటుంబాలకు పదిలక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, గుండె బద్రి, పరికరాల రమేష్, తాళ్లపల్లి రాయల, ఎం అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి

మండల ప్రత్యేకాధికారి నీరజ

నవతెలంగాణ-పర్వతగిరి

గణేష్ నిమజ్జనం కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎం.నీరజ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రత్యేకాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, లైట్లు ఏర్పాటు చేయాలని, పారిశుధ్యం పనులు సక్రమంగా చేయించాలని, 17వ తేదీన నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో



మొక్కలు నాటించాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అందరూ ప్రతి రోజూ ఉదయం 8లోపు డి ఎస్ ఆర్ అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, ఈసి రాజు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



కుటీర పరిశ్రమలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ-నెక్కొండ

మహిళలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు.నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో గణేష్ గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంతో మహిళలు జ్యూట్ బ్యాగులను తయారు చేసి విక్రయించేలా కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీక్షకుంట మహిళా సంఘాలు ముందుండాలని సూచించారు. వీవోల ద్వారా స్వయం సహాయక గ్రూపులకు ఐదు లక్షల చెక్కుల పంపిణీ చేశారు. మహిళా సంఘాలకు జ్యూట్ బ్యాగులను అందించినారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఏపీఎం శ్రీనివాస్, సిసి రవీందర్, విఓఏ యాకాంబ్రం, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, దీక్షకుంట గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగుకుమార స్వామి, పులి నవీన్, రాంబాబు, కిరణ్ ,కొండల్ రెడ్డి, జక్కుల రాజు, మహిళలు పాల్గొన్నారు.



విద్యార్థుల ఉత్తీర్ణతలో అధ్యాపకుల బోధనే కీలకం

వరంగల్ జిల్లా డీఐఈఓ శ్రీధర్ సుమన్

నవతెలంగాణ-రాయపర్తి

విద్యార్థుల ఉత్తమ ఉత్తీర్ణతలో అధ్యాపకుల బోధనే కీలకం అని వరంగల్ జిల్లా డీఐఈఓ శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలోని పలు రికార్డులను, విద్యార్థుల రిజిస్టర్ పట్టికలను పరిశీలించారు. కళాశాల ఆవరణ ప్రాంగణం విద్యార్థుల తరగతి గదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి అధ్యాపకులు చెబుతున్న పాఠాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలని సూచించారు. విధిగా కళాశాలకు విచ్చేసి అధ్యాపకుల సూచనల మేరకు విద్యనభ్యసించాలని విద్యార్థులను ఉద్దేశించి ఉపోద్ఘాటించారు. అధ్యాపకులు విధి నిర్వహణలో సమయపాలన తప్పక పాటించాలన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో అడ్మిషన్స్ పెంచాలన్నారు. ఆయనతో పాటు ప్రిన్సిపాల్ జయ కుమారి ఉన్నారు.

జేడీ లక్ష్మీనారాయణ స్ఫూర్తితో ఉన్నతస్థాయికి ఎదగాలి

జేడీ ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవితారెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు జేడీ ఫౌండేషన్, హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో టీ-షర్టులు పంపిణీ చేశారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జేడీ ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టీ-షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కవితారెడ్డి మాట్లాడుతూ సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యతో పాటు క్రీడాకారులు కూడా విద్యార్థులు ఎదగాలని, తల్లిదండ్రుల కలలను పిల్లలు సాకారం చేయాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని విద్యార్థులు కష్టపడి చదవాలని కవితారెడ్డి సూచించారు. చెన్నారావుపేటలో స్వామి వివేకానందుడి విగ్రహం ఏర్పాటు, బస్టాండ్ల నిర్మాణంతో పాటు నర్సంపేట ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్‌తో కలిసి జేడీ ఫౌండేషన్



పని చేస్తుందని, ఈ సందర్భంగా కవితారెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ మానుపాటి పాపమ్మ, హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్ర ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ననుమాస కర్నాకర్ గౌడ్, ముఖ్య సలహాదారులు మోతె ఇంద్రసేనారెడ్డి, సంయుక్త కార్యదర్శి సంకటి రాజేంద్రప్రసాద్, ప్రభుత్వ ఉపాధ్యాయులు కష్ణమూర్తి, కిషోర్, ఉమాదేవి, పోలెపల్లి రవి, శ్రీనివాసరెడ్డి, అనుపమ, రజిని, పెండెం భాస్కర్, ఈదునూరి రవీందర్‌రెడ్డి, సుంకరి రాజు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి

టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్

నవతెలంగాణ-పర్వతగిరి

పీఎస్‌హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని టిపీటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడారి బోగేశ్వర్ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన పిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమములో భాగంగా ఆయన మాట్లాడారు. పర్వతగిరి మండలములో ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఉద్యోగులకు ఉపాధ్యాయులకు శాపంగా మారిన నూతన పెన్షన్ విధానం రద్దు చేసి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో



పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్‌ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో ద్వారా మ్యూచ్‌వల్ బదిలీ చేయబడిన ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భందుకు ప్రసాద్ ఉమ్మడి జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి యు. అశోక్,పర్వతగిరి మండ హల నాయకులు, పి.సురేష్,పిండి మల్లికార్జున్, దోనం రమేష్, భిక్షపతి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ భవాని సింగ్

నవతెలంగాణ-వరంగల్

హెచ్ఐవీ ఎయిడ్స్ వైరస్ నివారణ పట్ల యువతి యువకులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ భవానిసింగ్ అన్నారు. ఆయన నేతత్వంలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ టీము గురువారం హనుమకొండ, వరంగల్ జిల్లాలను పర్యటించారు. ముందుగా ఏ వీవీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ భూజేందర్‌రెడ్డి అధ్యక్షతన విధ్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు హెచ్ఐవీ గురించి లైంగిక పరమైన అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండటమే కాకుండా ఇతరులతో స్వేచ్ఛగా మాట్లాడగలగలన్నారు. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో, కళాశాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడతో పాటు జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో క్విజ్‌లు, రెడ్‌రన్, ఇతర పోటీలు నిర్వహించి బహుమతులు అందచేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పారుల్ సింగ్, డాక్టర్ ప్రసాద్, ఎంజిఎం సూపరింటెండెంట్ డాక్టర్ మురళి, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్. టి. మదన్ మోహన్ రావు, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

నిమజ్జనానికి బందోబస్తు పటిష్టం చేయాలి: సీపీ

నవతెలంగాణ-వరంగల్

గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సీపి అంబర్ కిషోర్ ఝా, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గురువారం రోజున గణపతి నిమజ్జన ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహిం చుటకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ సీ.పి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ భద్రత ఏర్పాట్లలో షిఫ్ట్‌ల వారీగా విధులు కేటాయించి, బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని సీ.పి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్, ఎలక్ట్రికల్, ఆర్అండ్‌బి, ఫిషరీస్, మునిసిపల్ అధి కారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.క్రేన్‌ల ఏర్పాట్ల తో సిద్దంగా ఉండాలన్నారు. సీపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని, చెరువులలో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్ళ అందుబాటు లో ఉంచుకోవాలని, పోలీసులతోబందో బస్తు, విద్యుత్, నీటిపారుదల, అగ్నిమాపక శాఖల అధికారులు వారి పరిధి నుంచి తగు ఏర్పాట్లను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిపి షేక్ సలీమ్,మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఆర్డీవో కష్ణవేణి తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

శ్రీ ఆదర్శ నగర్ నవరాత్రి వేడుకల్లో అన్నదానం

నవతెలంగాణ-నెక్కొండ

గణపతి నవరాత్రి వేడుకల సందర్భంగా నెక్కొండలోని శ్రీ ఆదర్శనగర్‌లో శ్రీ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నెక్కొండ సిఐ చంద్రమోహన్ ప్రా రంభించారు. ప్రతియేటా యూత్ సభ్యులు గణపతి నవరాత్రి వేడుకల నిర్వహించడం, నవరాత్రి వేడుకల్లో అన్నదానం కార్యక్రమం చేపట్టడం అభినందనీయన్నారు. కార్యక్ర మాల్లో యూత్ సభ్యులు పాల్గొన్నారు. సెయింట్ థెరీసా స్కూల్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి నెక్కొండ మండల వ్యవసాయ అధికారి నాగరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సధానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్ల యాకుబ్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చల్ల మమత రెడ్డి పాల్గొన్నారు.

వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

ఆరుకాలం కష్టపడి ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్న అతలాకుతలం భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జి మామిళ్ల మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగరాజుపల్లె గ్రామానికి చెందిన గాదే కేశవరెడ్డి తనకున్న నాలుగున్నర ఎకరాలలో కంది పంట వేయగా అది ఏపుగా పెరిగి పూత దశలో ఉండగా వారం రోజులు విడవని వర్షాలకు చేను జాలువారి ఉప్పెనవేసి చేయను మొత్తం చనిపోయింది. పంట పూర్తిగా దెబ్బ తినడంతో పెట్టుబడి పోయే, ఎరువులు పోయే చేసిన అప్పుడే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేల రూపాయలను పంట నష్టపరిహారంగా చెల్లించి రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, రైతులు ముత్యాల సాంబయ్య బుచ్చిరెడ్డి, గాదె కుమారస్వామి పాల్గొన్నారు.

కడుపు నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన ఏడెల్లి రాజు (40) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై ప్రవీణ్ కుమార్ వివరాల మేరకు మతుడు రాజు గత మూడు నెలలుగా కడుపునొప్పి బాద పడుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 6న రాత్రి 11గంటల ప్రాంతంలో కడుపునొప్పి తీవ్రతరం కావడంతో తట్టుకోలేక పురుగుల మందు తాగాడు. వెంటనే స్థానికులు ఆసు పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుడు రాజు భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు పక్కాగా నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈ నెల 17 వ తేదీన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా అందుకు ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ శాఖలకు చెందిన అధికారులను ఆదేశించారు. ఈ నెల 17న జరగబోయే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం జిల్లాలోని సమీకత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన మన జిల్లా లో జరిగే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రానున్నట్లు తెలిపారు. ఆ రోజున అన్ని పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఉదయం 9:30 గంటల వరకు జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు.

అలాగే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం పది గంటలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం, అమరులకు నివాళులు స మర్పించడం, పోలీసుల గౌరవ వందనం స్వీకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అందుకు గాను మినట్ టూ మినట్ ప్రోగ్రామ్ షెడ్యూల్ తయా రు చేయాలని, కార్యక్రమాల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ ఏసీపీ పార్థసారథి, డీసీఎస్ఓ సరస్వతి, డీఎం సీఎస్ హాతీరామ్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఉద్యాన వన శాఖ అధికారి శ్రీధర్ రావు, సూపరింటెండెంట్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం వడ్డీచర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో కూటికంటి లక్ష్మణ్ మరణించగా గురువారం మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, క్రోతి రాములు, చిటికల వెంకటేష్ , రేగు అంజయ్య, తాళ్లపల్లి వీరస్వామి, రాములు, గండిరాములు, అంబాల వీరస్వామి, పసునూరి ఉపేందర్, గండి నరసయ్య, గండి కార్తీక్, గండి మహేష్ తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ...

మండలం లోని నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కుడికాల సాయికృష్ణ తల్లి పరమపదించింది. వారికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా వారి ఆర్థిక పరిస్థితి సరిగా లేదని అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొనివారికి బత్తినీ అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తరపున సభ్యులందరు కలిసి రూ.30వేలు అందించారు.

పాల ఉత్పత్తి దారుల మండల అధ్యక్షుడు ఎన్నిక

నవతెలంగాణ-తరిగొప్పుల

విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడిగా అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన జొన్న గొని. రాజు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. గురువారం మండలకేంద్రం లో పలు గ్రామాల పాల ఉత్పత్తిదారుల సంఘాల అధ్యక్షులంతా సమావేశమై మండల అధ్యక్షుడి గా రాజు ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నుకున్న అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం నిరంతరం క షిచేస్తానని అన్నారు.

తాత్కాలిక రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామ శివారు గత సంవత్సరం కురిసిన వర్షానికి గ్రామ చెరువు నుండి వచ్చే మత్తడి వరదకు స్మశాన వాటికకు వెళ్లే రోడ్డు తెగిపోవడంతో ప్రజలు, రైతులు ఇబ్బందిగా తాత్కాలిక రోడ్డు నిర్మాణం కోసం రూ.2 లక్షల పనులకు మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, బత్తిని అశోక్ కుమార్ గౌడ్, చిట్ల భూపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దామెరా నాగరాజు, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, కొయ్యడ రామలింగం, దామెరా ప్రభాకర్, బుచ్చమ్మ ఓరుగంటి రాజు, గోరిగే రాజు, అనిల్, అఖిటి, దామెరా నవీన్ , కడారి శ్రీను, పంచాయితీ కార్యదర్శి రొంఢ్ల శ్రీనివాస్ రెడ్డి, పిఆర్ ఏఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

భాగవత గ్రంథకర్త పోతన భావితరాలకు ఆదర్శం

నవతెలంగాణ-పాలకుర్తి



మహా భాగవతం గ్రంథకర్త పోతన మాత్యుడు భావితరాలకు ఆదర్శమని, పోతన రచనలను, సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని చరి త్ర పరిశోధకులు ఆధ్యాత్మికవేత్త కే వి జి కృష్ణమాచార్యసూచించారు. గురువారం పోతన కళావేదిక ఆధ్వర్యంలో మండలంలోని బమ్మెరలో పోతన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, పోతన విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పోతన కళావేదిక అధ్యక్షులు మాన్య పు భుజేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్భవ దినంతోపాటు పోతన జయంతి వేడుకలను నిర్వహించడం అభినందనీయమ న్నారు.

ఈ కార్యక్రమంలో పోతన కళావేదిక కార్యదర్శి దేవసాని ఉపేందర్, కవి అంకాల సోమయ్య, సోమ అశోక్ బాబు, సోమ సత్యం, పోతన విగ్రహ దాత కొత్తోజు నాగాచారి, జలగం నాగభూషణం, దేవసాని నరేష్, దారా శంకరయ్య, ప్రదానోపాధ్యాయుడు ముచ్చింతల రామ్‌మోహన్‌రావు, పెంతల అశోక్, జోగు సుదర్శన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను గ్రామపంచాయతీల్లో ప్రదర్శించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



ఓటరు జాబితాను గ్రామ పంచా యతీలలో ప్రదర్శించాలని ఎంపీడీవో రాములు పంచాయతీ కార్యదర్శుల ను ఆదేశించారు. గురువారం మండల కేంద్రం లో గల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో గ్రామాల వారీగా ఓటరు జాబితాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఓటరు జాబితాను గ్రామపంచాయతీలో ప్రదర్శించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం మెదులుకోవాలని, ఓటరు జాబితాల ప్రదర్శనలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఓటర్ జాబితాపై గ్రామస్తుల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన నివేదిక రూపంలో అందజేయాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను, సవరణలను స్వీకరించాలని సూచించారు. ఈనెల 13న నేడు గ్రామపంచాయతీలో ప్రదర్శించే ఓటరు జాబితాపై 14 నుండి 21వ తేదీ వరకు ప్రజల నుండి వచ్చే అభ్యంతరాలను స్వీకరించాలని, ఓటరు జాబితా పై ఈనెల 18న జిల్లా కేంద్రంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. 19న మండలస్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. 26న అభ్యంతరాలను డిపిఓ పరిష్కరిస్తారని వివరించారు. 28న ఓటరు తుది జాబితా విడుదలవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు యుగేందర్, మహేష్, శిరీష, శ్రీకాంత్, మోహన్, కిషోర్, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్, వెంకటాచారి, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

డప్పు కొట్టలేదని బహిష్కరించడం సిగ్గుచేటు

నవతెలంగాణ-కమలాపూర్



డప్పు కొట్టలేదని దళితులను బహిష్కరించడం సిగ్గుచేటు అని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్కటి జనార్దన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పు కొట్టడానికి రావడం వీలుకాదు అన్నందుకు మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం గోతోజి గూడెం అనే గ్రామంలో పంచమి శంకరయ్య దళిత కుటుంబాన్ని వెలి వేయడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన సంఘటన అని తెలియజేస్తూ ఈ ఘటనను మాదిగ హక్కుల దండోరా తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ నేరానికి బాధ్యులైన గ్రామ పెద్దలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్పీ ఈ గ్రామాన్ని సందర్శించి శంకరయ్య గారి కుటుంబం మిగతావారిలాగా స్వేచ్ఛ గా జీవించే వాతావరణం కల్పించాలని కోరుతున్నాం అని అన్నారు.

ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం: కలెక్టర్

నవతెలంగాణ-కమలాపూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యనందించడం లక్ష్యంగా పనిచేస్తుందని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలలో, ఎంజెపి పాఠశాలలో మౌలిక వసతులు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకుని వారితో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేయాలని గుర్తు చేశారు. కార్పొరేట్ విద్యకు ధీటుగా విద్యఉండాలన్నారు. విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి కలిగి ఉన్నత స్థాయికి ఎదగడమే లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎంజెపి పాఠశాలలలోనే రాత్రికి విద్యార్థులతో కలిసి కలెక్టర్ ప్రావీణ్య బస చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, తాసిల్దార్ సురేష్, సిఐ హరికృష్ణ, ఎంపీడీవో బాబు అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-నడికూడ

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్‌లతో ఎమ్మెల్యే రేవూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా జరిగిన, జరగవలసిన అభివృద్ధి పనులపై ఆయా శాఖల వారీగా వివిధ అంశాలతో చర్చించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్ల విధులు భాద్యతలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గత సమావేశాలలో తీసుకున్న నిర్ణయాల అమలులో అధికారుల నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కషి చేయాలని అన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్‌లు అధికారులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సక్రమంగా అమలు జరిగేలా ప్రజలకు సహకరించాలని అన్నారు. మండల సమగ్రాభివృద్ధికి అన్ని శాఖల అధికారులు బాధ్యతగా సమన్వయంతో పని చే యాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు సమయపాలన పాటించాలని, గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా సత్వర చర్యలు చేపట్టాలన్నారు.

నడికూడ మండల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాలలో ఎన్ని మొక్కలు నాటారని వాటి నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్, మండల నోడల్ ఆఫీసర్ నవీన్ కుమార్, ఎంపీఓ చైతన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్





నవతెలంగాణ-జనగామ

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, చౌడారంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని, అదే గ్రామంలోని రేషన్ షాపును, సఖీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధర్మకంచెం పీహెచ్‌సీలో ఓపీ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ లను తనిఖీ చేసి, రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. ఔషధాల నిల్వలను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆశా వర్కర్లతో చేపట్టిన ఇంటింటి సర్వేలో జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి, అందుకు తగిన రక్త పరీక్షలు చేసి, సరైన చికిత్స అందించాలని, వారి వివరాల నివేదికను సమర్పించాలని, ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు.

అనంతరం చౌడారంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, పర్యవేక్షించారు. మరుగుదొడ్ల ను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన సరుకులను ఉపయోగించాలని సంబంధిత నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ క్రమంలో కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం కింద వారికి అందిస్తున్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో కావాల్సిన వివిధ సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులు వచ్చే ఏడాది పది ఫలితాల్లో 10/10 జీపీఏ తప్పనిసరిగా సాధించాలన్నారు. నూరు శాతం ఫలితాలతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కషి చేయాలని సూచించారు.

తదనంతరం అదే గ్రామంలోని రేషన్ షాపును కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిత్యావసర వస్తువుల ధరల పట్టికను ఖచ్చితంగా ప్రదర్శించాలని, ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అసౌకర్యం కలిగించరాదన్నారు. అనంతరం సఖీ కేంద్రాన్ని సందర్శించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలకు అండగా నిలుస్తూ వారికి ధైర్యం చెప్పాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో గ్రామస్థాయిలో విస్తత అవగాహన కల్పించాలని, స్థానిక పోలీస్ శాఖ అధికారుల సహాయం తీసుకొని నిస్సహాయ మహిళల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

పరకాల ఏఎంసీ పాలకమండలిలో ఎమ్మెల్యే గండ్ర మార్క్

- కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు
- పాత వర్గానికి మార్కెట్ కమిటీలో చోటు
- హర్షం వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు







నవతెలంగాణ-శాయంపేట

పార్టీని నమ్ముకొని పార్టీ జెండాలు మోసిన కార్యకర్తలను, పదవిలో లేనప్పుడు కూడా పార్టీలు మారకుండా తన వెంట అండగా ఉన్న వారిని, అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ పరకాల మార్కెట్ కమిటీ పాలకవర్గంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చోటు కల్పించి తన మార్క్ చూపెట్టారు. పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ గా దళిత సామాజిక వర్గానికి చెందిన మారపల్లి రవీందర్‌ను, మార్కెట్ కమిటీ సభ్యులుగా బీసీ వర్గానికి చెందిన శానం కుమారస్వామి, ఓసి వర్గానికి చెందిన వైద్యుల వెంకట రాజిరెడ్డికి పాలకవర్గంలో చోటు కల్పించారు. దీంతో స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు కూడా సమన్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన మారపల్లి రవీందర్, గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన శానం కుమారస్వామి టిడిపి పార్టీ ఆవిర్భావం నుండి కార్యకర్తలుగా పని చేశారు. 2008లో టిడిపి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా గండ్ర సత్యనారాయణరావు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి వీరు క్రియాశీలకంగా పని చేస్తూ, జీఎస్ఆర్ ఏ పార్టీ మారిన ఆయన బాటలో నడిచారు. పదహారేళ్ల పాటు జీఎస్ఆర్ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఆయనను నమ్ముకున్న కార్యకర్తలు పార్టీలు మారకుండా వెన్నంటి ఉండడం, 2023లో జరిగిన ఎన్నికల్లో జీఎస్ఆర్ ఎమ్మెల్యేగా గెలవడం, తనను నమ్ముకున్న కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కట్టబెడుతున్నారు.

2018లో ఏ ఐ ఎఫ్ బి పార్టీ నుండి ఎమ్మెల్యేగా జి ఎస్ ఆర్ పోటీ చేసిన సమయంలో పత్తిపాక గ్రామానికి చెందిన వైద్యుల వెంకట రాజిరెడ్డి ఆయన సమక్షంలో పార్టీలో చేరి, క్రియాశీలక కార్యకర్తగా పనిచేయడంతో ఓసి వర్గం నుండి పరకాల మార్కెట్ కమిటీ సభ్యునిగా ఎంపిక చేశారు.

పాత వర్గీయులకి పదవులు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తనను వెన్నంటి ఉన్న పాత కార్యకర్తలకు పదవులను కట్టబెట్టారు. గండ్ర సత్యనారాయణ రావు ఏ ఐ ఎఫ్ బి పార్టీ తరపున 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. తదనంతరం జరిగిన మార్పులలో రేవంత్ రెడ్డి సమక్షంలో తనతో ఉన్న కార్యకర్తలతో కలసి కాంగ్రెస్ పార్టీలో జి ఎస్ ఆర్ చేరి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు జి ఎస్ ఆర్ సమక్షంలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో జి ఎస్ ఆర్ ఎమ్మెల్యేగా గెలవడం, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులందరూ జి ఎస్ ఆర్ సమక్షంలో పార్టీలో చేరడంతో పాత వర్గీయుల్లో ఆందోళన నెలకొంది. వీటన్నిటికీ సమాధానం చెబుతూ ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ మండల అభివద్ధికి తీసుకొచ్చిన నిధులను పాత వర్గీయులకే పనులు అప్పజెప్పారు. పరకాల మార్కెట్ కమిటీ పాలకవర్గంలో కూడా పాత వర్గీయులకే పట్టం కట్టబెట్టడంతో కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే తరహాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పాత వర్గానికి ప్రాధాన్యత ఇస్తారని కార్యకర్తలు చర్చించుకోవడం గమనార్హం.

న్యాయం చేయాలని భర్త ఇంటిముందు భార్య నిరసన దీక్ష

న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యం : బాధితులు

నవతెలంగాణ-శాయంపేట



అగ్నిసాక్షిగా తాళి కట్టి వివాహం చేసుకున్న భర్తే ఆరు నెలల సక్రమంగా కాపురం చేసి, అదనపు కట్నం కావాలని వేధింపులకు గురి చేస్తూ తనను వదిలించుకోవడానికి పలుమార్లు గ్రామపెద్దల సమక్షంలో పంచాయతీలు జరుగగా, ఒప్పుకున్న డబ్బులు ఇవ్వడం లేదని, తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పావని కుటుంబ సభ్యులతో కలిసి భర్త ఇంటి ముందు నిరసన దీక్ష చేపట్టిన ఘటన గురువారం మండలంలోని మైలారం గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఐలి కుమారస్వామి కుమారుడు రాకేష్‌కు రేగొండ మండలం రంగయ్యపల్లికి చెందిన బండి పావనిని ఇచ్చి 2021 లో వివాహం జరిపించారు. వివాహ సమయంలో రూ.20లక్షల నగదు, 6తులాల బంగారం, రూ.1.50 లక్షల లాంఛనాలు , ద్విచక్ర వాహనం అప్పగించినట్లు తెలిపారు. వివాహం జరిగిన 6 నెలల పాటు తన కూతురితో కాపురం చేశాడని, ఆరు నెలల తదనంతరం అదనం కట్నం కావాలని వేధింపులకు గురి చేయడంతో పలుమార్లు గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ జరిగినట్లు తెలిపారు. చివరికి రాకేష్ తండ్రి కుమారస్వామి ఇచ్చిన కట్నం తిరిగిఇస్తానని పెద్దమనుషుల సమక్షంలో తీర్మానం రాసుకోగా, గడువు ముగిసినప్పటికీ డబ్బులు ఇవ్వలేదని మరల పెద్ద మనుషుల సమక్షంలో 15 లక్షలు ఇస్తానని ఒప్పుకున్నట్లు తెలిపారు. ఎన్నిసార్లు అడిగినా వాయిదాలు పెడుతూ కాలయాపన చేస్తుండడంతో తమకు న్యాయం చేయాలని పావని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉదయం భర్త ఇంటి ముందు నిరసన దీక్ష చేపట్టింది. తన తండ్రి గీతా వత్తిపై ఆధారపడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని, తన సోదరి ప్రత్యూష, సోదరుడు పథ్వీరాజ్ ఇద్దరు అందులని, చిన్న కుమార్తెనైన తన వివాహానికి అప్పులు తెచ్చి పెళ్లి చేయగా అత్తింటి వారు వేధింపులకు చేస్తున్నారని, ఒప్పుకున్న డబ్బులు చెల్లించి తమకు న్యాయం చేయాలని, లేకుంటే కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని పావని తెలిపింది. పావని అత్తింటి వారు ఎవరూ లేకపోవడం, పెద్ద మనుషులు ఫోన్లో కుమారస్వామిని సంప్రదించగా వస్తున్నానని చెప్పినప్పటికీ సాయంత్రం వరకు రాకపోవడంతో నిరాహార దీక్ష అలాగే కొనసాగుతుంది.

ప్రతి ఒక్కరూ విద్యుత్ మీటర్లు తీసుకోవాలి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ, సర్వపూర్ గ్రామాలలో విద్యుత్ అధికారులు పర్యటించి విద్యుత్ మీటర్లు లేని వారికి అవగాహన కల్పించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ మీటర్లు పెట్టుకోవాలని విద్యుత్ ఏడి దేవేందర్, సబ్ ఇంజనీర్ శ్రీనివాస్, లైన్మెన్ ఖాదర్ తెలిపారు. అనంతరం కౌకొండలో 4, సర్వాపూర్ గ్రామంలో 6 కొత్త మీటర్ కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ అధికారులకు సహకరించి మీటర్లను పెట్టుకోవాలని విద్యుత్ మీటర్లు లేని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.

22న అండర్-15 చదరంగం ఎంపిక పోటీలు

నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చదరంగం సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 22న హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ ఎదురుగా ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం నందు అండర్ 15 బాలబాలికలకు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి చదరంగం ఎంపిక పోటీ నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్నా ఒక ప్రకటనలో తెలిపారు క్రీడాకారులు జనవరి 1 2009న మరియు ఆ తర్వాత జన్మించిన వారు ఈ పోటీలకు అర్హులు బాల బాలికలకు వేరువేరుగా పోటీలను నిర్వహించి ఇందులో గెలుపొందిన బాలుర నుండి నలుగురు బాలికలు నలుగురిని నవంబర్లో వరంగల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు మరియు పాల్గొన్న ప్రతి క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు మరియు మెడల్స్ అందజేయబడును క్రీడాకారులు తమ వెంట చెస్ బోర్డును మరియు జనన ధ్రువీకరణ పత్రమును తీసుకురావాల్సిందిగా సూచించారు మరిన్ని వివరములకు నిర్వహణ కార్యదర్శి కన్న 9059522986లో సంప్రదించవచ్చునని తెలిపారు

పూజా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని భవాని కుంకుమేశ్వర ఆలయ గణేష్ మండపానికి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజ సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేయగా స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని గణేష్ మండపాలకు పూజా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ నాగబండి విద్యాసాగర్, కుంకుమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు,, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల శ్రమదానం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో పిచ్చి చెట్లు ఏపుగా ఎదిగి కార్యాలయానికి అడ్డుగా ఉండడంతో గురువారం కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది శ్రమదానం చేశారు. చెట్లను నరికి వేసి ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఇటీవల తహసీల్దారుగా కల్వల సత్యనారాయణ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి కార్యాలయ ప్రాంగణం పరిశుభ్రం చేయడంతో కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఒత్తిడిని ఆత్మవిశ్వాసంతో అధిగమించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

విద్యార్థులు ఒత్తిడిని ఆత్మవిశ్వాసంతో అధిగమించాలని మనో రోగ వైద్యులు డాక్టర్ ప్రహాసిత్ అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ వారోత్సవాల సందర్భంగా గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆత్మహత్యలకు అత్యంత సాధారణ కారణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రహాసిత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చనికావేశంలో, తీవ్ర మానసిక ఒత్తడిలో ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. ఇది ముమ్మాటికి తప్పు ఒత్తడిని ఆత్మవిశ్వాసంతో అధిగమించాలని సూచించారు. మానసిక ఒత్తిడి గురైనప్పుడు సరైన సమయంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఏదైనా సహాయం అవసరమైతే టెలిమనస్ హెల్ప్‌లైన్ సెంటర్ అందుబాటులో ఉంటుందని 14416కు కాల్ చేసి సలహాలు సూచనలు పొందాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, కళాశాల ఉపాధ్యాయ బృందం, సిహెచ్ ఓ జునేది, సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సఖి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

సఖి కేంద్రం ద్వారా అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కేసు వర్కర్ వినీల అన్నారు. మండల కేంద్రంలో సఖి వన్ స్టాప్ సెంటర్, మహిళల చట్టాలపై అవగాహన కార్యక్రమం గురువారం ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఫీల్డ్ ఫెసిలిటర్ కుక్కల కల్పన అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా శిశు దివ్యాంగుల వయోవద్ధుల శాఖ ఆధ్వర్యంలో సఖి సెంటర్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చట్టాలపై ప్రతిఒక్క మహిళకు అవగాహన ఉండాలని, గృ హహింస, లైంగిక వేధింపులు, అత్యాచారాలు నుండి రక్షణ పొందడానికి సఖి సెంటర్ 24గంటలు పని చేస్తుందన్నారు. మహిళలకు సమస్యలు తలెత్తి నప్పుడు 181 టోల్ ఫ్రీ నెంబర్‌కు, 08702452112, 7382983088 నెంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.కరుణ, మహిళలు పాల్గొన్నారు.

డాల్ఫిన్ చిల్డ్రన్స్ ఆసుపత్రిలో పాప మృతి

డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని ఆందోళన


నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ డాల్ఫిన్ చిల్డ్రన్ ఆస్పత్రిలో భూపాలపల్లి జిల్లా ఇస్సిపేటకు చెందిన జన్ను సాయిశ్రీ (6) మతి చెందింది. డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే పాప మతి చెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ నెల 9న జ్వరంతో ఆస్పత్రిలో చిన్నారి సాయిశ్రీని చేర్పించారు. పాప ఆరోగ్యం బాగానే ఉందని, తొందరగానే కోలుకుంటుందని నమ్మిస్తూ వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, తమ పాప మతికి డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని బంధువులు ఆరోపించారు.

పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రాజు డిమాండ్

నవతెలంగాణ-ఐనవోలు



ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీ తెప్పించుకొని అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రవీందర్ రాజు డిమాండ్ చేశారు. గురువారం ఐనవోలు మండలంలో రెండవ రోజు సభ్యత్వ నమో దు క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నందనం ,కక్కిరాలపల్లి వెంకటాపురం తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పున్నేలు పాఠశాలలో జరిగిన సమావేశంలో రవీందర్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, స్కావెంజర్ల నియామకంపై స్పష్టత ఇవ్వాలని, డైట్ లెక్చరర్లు డి ప్యూటీవోలు ,ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్య దర్శి పెండెం రాజు, జిల్లా కార్యదర్శి తిరుణాహరి శ్రీనివాస్ ,ఐనవోలు మండల బాధ్యులు బ్రహ్మచారి, నరసింహచార్యులు, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్‌లో సభ్యులుగా చేరాలి

యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్



నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ పాఠశాల లను రక్షించుకునేందుకు, ఉపాధ్యాయుల హక్కులను పరిరక్షణకు భవిష్యతులో నిర్వహించే పోరాటాలకు యూటీఎఫ్ సంఘంలో సభ్యులుగా చేరాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కె యాకూబ్ డిమాండ్ చేశారు. మండలంలోని పుల్లూరు, బాలుర జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, ఎజిహెచ్ఎస్, కస్తూర్బా పాఠశాలలలో సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయాలని, పూర్వ తరగతి పాఠశాల లను యథావిధిగా నడపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలకు అధిక మొత్తంలో నిధులు విడుదల చేసి బలోపేతం చేయాలని కోరారు. విద్యార్థులకు స్నాక్స్ అందించాలని కోరారు. జిల్లా విద్యశాఖ అధికారి అక్రమాలను ఎదురించి ఆయనను బదిలీ చేయడంలో యూటీఎఫ్ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ విద్యను రక్షించడానికి, ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్న యూటీఎఫ్ సంఘంలో సభ్యులు గా చేరి భవిష్యత్తు ఉద్యమాలకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శులు గుగులోత్ భద్రునాయక్, ఎస్ మంగయ్య,మండల అధ్యక్షులు మాచర్ల సుందర్ కుమార్, మండల కార్యదర్శి ఎస్. కె షరీఫ్, కె.దేవేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

గ్రామస్తుల సహకారంతో రోడ్డు మరమ్మతులు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మునిగలవేడు బజ్జన్నపేట సింగారం వెళ్లే రోడ్డు మరమ్మతులను గురువారం ఆ గ్రామ నాయకులు గుంటూరు శ్రీను నల్లని పాపారావు పట్నం శెట్టి నాగరాజు, ఈసంపల్లి సైదులు సహకారంతో చేపట్టారు. విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం నడిపించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ స్వప్న కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బజ్జన్నపేట సింగారం వెళ్లే దారి కోతకు గురై ఇబ్బందులు తలెత్తాయని అన్నారు. సమీప వ్యవసాయ భూమి రైతు ఇండ్ల వీరయ్య విద్యార్థులు గోస చూడలేక తన సొంత భూమిలో ఉన్న ఒక చెట్టును తొలగించి రోడ్డు సౌకర్యం కోసం కొంత స్థలాన్ని ఇచ్చారని అన్నారు. రోడ్డు మరమ్మతు కోసం సహకిరించిన దాత తుప్పతురి నాగరాజు కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొన్నాయి.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ-గార్ల

దేశ వ్యాప్తంగా ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఆశా వర్కర్ లను కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్‌ల సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ముల్కనూరు పీహెచ్‌సీ వైద్య అధికారి రాజ్ కుమార్ జాదవ్ కు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు అందుబాటులో ఉండటం, ప్రభుత్వ హాస్పిటల్‌లో కాన్పుల సంఖ్యను పెంచడంలో ఆశల పాత్ర కీలకమైందని చెప్పారు. ఆశాలను కార్మికులు గా గుర్తించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.రమాదేవి, ఎం రమణ, పి.ఉమాదేవి, పి సుజాత, నాగరత్నం, నమ్మి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మునిగలవీడు గ్రామంలో ధర్మారపు ఎల్లయ్య మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ గురువారం పరామర్శించారు. రూ.3వేల ఆర్థిక సహాయాన్ని ఉపాధ్యాయ బృందంతో కలిసి అందించారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయులు వెంకటయ్య, సుధాకర్, యుగంధర్, రహిమత్ ఆర్థిక సాయం అందజేశారు. వారి పిల్లలకు ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు కావాల్సిన విద్యాసామగ్రి అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇసంపల్లి సైదులు, ఈసంపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ధనికులకు అంత్యోదయ కార్డుల జారీపై ఫిర్యాదు

నవతెలంగాణ -ఇనుగుర్తి

మండలంలోని కోమటిపల్లి శివారు గిరిజన తండాల్లో నిరుపేదలకు ఇచ్చే అంత్యోదయ కార్డులను పలువురు ధనికులు, ప్రభుత్వ ఉద్యోగులు జారీ చేశారని ఆరోపిస్తూ ఆయా తండా వాసులు సపావత్ నందా, గుగులోత్ భీమా, నలమాస రాజు ఆరోపిస్తూ కేసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన అంత్యదయ కార్డుల్లో ఆయా తండాలకు చెందిన ధనికులు, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఉన్నారని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు అందించాల్సిన అంత్యోదయ కార్డులను నిబంధనలకు విరుద్ధంగా అనర్హులకు అధికారులు జారీ చేశారని పేర్కొన్నారు. ఆయా రేషన్ కార్డులకు సంబంధించిన బియ్యాన్ని వారు తీసుకోకుండా మళ్లీ అదే డీలర్లకు అమ్ముకుంటున్నారని తెలిపారు. కోమటిపల్లి పరిధిలోని తండాల్లో ఇటీవల జారీ చేసిన అంత్యదయ కార్డులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అనర్హులకు కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వారి వెంట జాటోత్ రమేష్, మాలోత్ ఈరు, రామావత్ కీమా, వాంకుడోతు రవి తదితరులు ఉన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-మహదేవపూర్

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం సూర్యానాయక్‌తండా గ్రామానికి చెందిన జర్పుల బాలు ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షానికి వారి ఇల్లుకూలిపోవడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో అతని భార్య పిల్లలు రోడ్డున పడాల్సి వచ్చింది. వీరి పరిస్థితి తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.3000 ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే ప్రభుత్వ అధికారులతో మాట్లాడి కొత్త ఇల్లు వచ్చేలా చూస్తునాని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ కొత్తపల్లి రాజు, ఉదారి మధు, తీన్మార్ జై, తదితర సభ్యులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

డీఎంహెచ్ఓ మురళీధర్



నవతెలంగాణ-తొర్రూరు

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గుండాల మురళీధర్ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా ఏర్పాటుచేసిన రివ్యూ సమావేశంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఇంటిని సందర్శించి జ్వర సర్వే చేయాలని, ఎవరికైనా జ్వరం ఉన్నట్లు నిర్ధారణ అయితే మలేరియా, డెంగ్యూ, ఆర్‌డిటి కిట్లతో రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో కీటకజనిత వ్యాధులు, అంటువ్యాధులు వ్యాప్తి చెంద కుండా నీరు నిలిచినచోట, డ్రైనేజీలలో టీమొపాసు, పైరిత్రం స్ప్రే చేయాలని సూచించారు. తాగు నీటి వనరులను క్లోరినేషన్ చేయించాలని సూచించారు. గ్రామాలలో స్ప్రే, ఫాగింగ్ చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్ సీ డాక్టర్ జ్వలిత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస సూపర్ వైజర్లు, ఎమ్మెల్యే హెచ్ పి లు, డి ఎంపీఓలు, ఆశాలు పాల్గొన్నారు.

ఉదయం నిరసన... సాయంత్రం మరమ్మతులు

ఎమ్మెల్యే చొరవతో తాగునీటి సమస్యకు పరిష్కారం

నవతెలంగాణ-పెద్దవంగర

తాగునీటి సమస్య తీర్చాలంటూ పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన మహిళలు రోడ్డుపై ఖాళీ బిందెలతో గురువారం ఉదయం నిరసన తెలిపారు. గ్రామంలోని పశువుల వైద్యశాల సమీపంలోని మంచినీటి బోరు తరచుగా మరమ్మతులకు గురవుతుంది. బోరు కు మరమ్మతులు చేసి, సమస్యను పరిష్కరించాలంటూ మహిళలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ఇప్పటికే పలుమార్లు అధికారుల దష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆరోపించారు. సమస్య గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ కు సూచించారు. వెంటనే స్పందించిన ఆయన సాయంత్రం వరకు కొత్త మోటార్ బిగించి, బోరు కు మరమ్మతులు చేయించారు. సుదీర్ఘ కాలంగా వేదిస్తున్న తాగునీటి సమస్యను పరిష్కారానికి కషి



చేసిన ఎమ్మెల్యేకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి బుదారపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, సుంకరి అంజయ్య, ధర్మారపు వెంకన్న, కందుల యాకరాజు, చిలుక వెంకన్న, చిలుక రామచంద్రు, సాయి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమకోసం ప్రజా పోరాటాలు

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న

నవతెలంగాణ -మరిపెడ

తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగపడే సంక్షేమ బోర్డును బీమా రంగాలకు తాకట్టుపెట్టాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని, కార్మికులు ప్రజా పోరాటాల ద్వారా తిప్పికొట్టాలని సీఐటీయూ మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్యతో కలిసి దుండి వీరన్న పాల్గొని మాట్లాడారు. 1996లో అప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తీసుకొచ్చిన భవన నిర్మాణ కార్మిక చట్టం సెక్షన్ 18 కింద ఉన్న భవనం నిర్మాణ కార్మిక బోర్డును కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఆరోపించారు. సంక్షేమ బోర్డును 2014లో నాటి సీఎం కేసీఆర్ దానిని వెల్ఫేర్ బోర్డుగా మార్చి నిధులను దారి మళ్లించారని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దానిని ప్రయివేట్ కంపెనీలకు ధారాదత్తం చేసి కార్మిక సంక్షేమానికి గండి కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విధానాలకు నిరసనగా సెప్టెంబరు 10 నుండి 22 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పటికి ప్రభుత్వాలు దిగిరాకపోతే ఈనెల 23న చలో హైదరాబాద్ కార్మికులతో పెద్ద ఎతున తరలి కార్మిక సంక్షేమ భవనాన్ని ముట్టడించాలని పిలుపునిచ్చారు. ఇ



ందుకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

ఎల్లంపేటలో బీసీడబ్ల్యూ ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక





ఎల్లంపేట గ్రామంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (సీఐటీయూ) భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు కొండఉప్పులయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుడిసె శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా కోటపాటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా కోటపాటి సందీప్, కోశాధికారిగా బూర్గుల ఉపేందర్, సహాయ కార్యదర్శిగా దాట్ల సైదులు, గౌరవ అధ్యక్షులుగా అయినాల సైదులు, గౌరవ సలహాదారులుగా ఎస్‌కె మౌలానా, కమిటీ సభ్యులుగా పులిగుజ్జ లక్ష్మయ్య, సంగం రవి, కోట పాటి గోపి, గోరంట్ల వెంకన్న, తదితరులు ఉన్నారు.

చెట్లలోకి దూసెకెళ్లిన స్కూల్ బస్సు... తప్పిన ప్రమాదం

పెద్దవంగర లో ఘటన

నవతెలంగాణ-పెద్దవంగర

విద్యార్థులతో వెళుతున్న పాఠశాల బస్సుకు పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన పెద్దవంగర పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తొర్రూరు లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల కు చెందిన బస్సు గురువారం సాయంత్రం విద్యార్థులతో పెద్దవంగర కు వస్తుంది. పోలీస్ స్టేషన్ సమీపంలోకి రాగానే బస్సు ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్క చెట్ల లోకి దూసుకెళ్లింది. బస్సు స్టీరింగ్ రాడ్ విరగడంతో ప్రమాదం జరిగింది. ఆ సమయంలో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో విద్యార్థులకు ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బస్సులో 25 మంది విద్యార్థులు ఉన్నారు. విషయం తెలుసుకున్న పాఠశాల యాజమాన్యం మరో బస్సు ను తెప్పించి, విద్యార్థులను వారి ఇంటికి పంపించారు. ప్రమాదంపై విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఏదైనా జరగరానిది జరిగితే బాధ్యులు ఎవరని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు? కాగా నిత్యం వందల వాహనాలు తిరిగే తొర్రూరు- వలిగొండ రహదారి విస్తరణ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతల మాయం అయింది. దీంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని మండల వాసులు కోరుతున్నారు.



వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

నిర్మల్ ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ ఉషాకర్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రావిరాల గ్రామంలోని వరద బాధితులకు నిర్మల్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్ఫో సిస్ కార్పోరేట్ సహకారంతో 138 కుటుంబాలకు 17 రకాల వస్తువులను పంపిణీ చేసినట్లు నిర్మల ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ ఉషాకర్ తెలిపారు. రావిరాల గ్రామంలో గురువారం ఎంపీడీవో బాలరాజు చేతుల మీదుగా నిత్యాసుల సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకో వడమే తమ సంస్థ లక్ష్యం అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని రావిరాల గ్రామంలో వరద ఉధృతంగా ప్రవహించి కొన్ని కుటుంబాల్లో నిత్యవసర సరుకులు లేకుండా కొట్టుకుపోయయని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి నిత్యవసర సరుకులను అందజేసినట్టు చెప్పారు. మిగతా బాధితులను కూడా ఆదుకునేందుకు కృషి చేస్తామని అన్నారు శ్రీరామగిరి గ్రామానికి చెందిన ఆదూరి కళాధర్ రాజు, పోరండ్ల గణేష్ వారి వంతు సహకారం అందించారని అన్నారు. నిర్మల్ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపకులు మయూరి పట్నాలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో బాలరాజు, పంచాయతీ కార్యదర్శి అరుణ మాజీ ప్రజా పతినిధులు వరద బాధితులు గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం

నవతెలంగాణ-మహబూబాబాద్

పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేచ్చల రంగయ్య అన్నారు. గురువారం సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథ, ఏఐకేఎస్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఒక ప్రతినిధి బృందం గురువారం జిల్లాలో పర్యటించింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రంగయ్య మాట్లాడారు. మంత్రులు, అధికారులు పర్యటనలు చేసి ఇచ్చిన హామీలు నేటి వరకు అమలుకు నోచుకోలేదని అన్నారు. మరిపెడ మండలం సీతారాంపురం, నెల్లికుదురు మండలం రావిలాల గ్రామంలో తెగిన చెరువును దెబ్బతిన్న రోడ్లను పరిశీలించామన్నారు.

రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు చెప్పిన మాటలకు ఆచరణకు పొంతనలేదని అన్నారు. పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.30000, ఆహార పంటలకు, వాణిజ్య పం టలకు రూ.50,000 పంట నష్టం పరిహారం ఇ వ్వాలని అన్నారు. తెగిన చెరువులు యుద్ధ ప్రాతి పదికన మరమ్మతులు చేపట్టి రెండో పంటకు నీటి వసతి కల్పించాలని అన్నారు. ఇసుక మేటలు రాళు చెత్తాచెదారంతో దెబ్బతిన్న పంట భూములను మరమ్మత్తుల కోసం ఎకరాకు రూ.లక్ష కేటాయించాలని అన్నారు. చెరువులు,వాగుల పరివాహక ప్రాంతాలలో ఉన్న గ్రామాలను ఎత్తైన ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. వర్షాలకు సర్వం కోల్పోయిన కుటుంబాలకు మూడు నెలలు సర్కులను అందించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకన పల్లి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం స్పందించక పోతే ఆందోళన కార్యక్రమం చేపట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న, సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవితో ఆవుల వెంకటేశ్వర్లు, ములుకూరి జగ్గన్న, ముందంపల్లి వీరన్న, బిళ్ళ కంటి సూర్యం తో పాటు బండపల్లి వెంకటేశ్వర్లు, ఉమ్మ గాని సత్యం, పైండ్ల యాకయ్య, పల్లెల పాపారావు పాల్గొన్నారు.



అధ్యాపకులను నియమించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోమ ధర్నా

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరిపడా లెక్చరర్ లు లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మధు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్ ,ఫీజిక్స్ ,బాటనీ ,జూవాలజీ లెక్చరర్ లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సబ్జెక్టులకు సరిపడా లెక్చరర్ లు లేకపోవడం వల్ల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేక పోతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ కాలేజీలను అభివద్ధి చేస్తుంది అనుకుంటూనే కనీసం కాలేజీలలో లెక్చరర్లను నియమించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే డి ఐ ఈ ఓ స్పందించి లెక్చరర్లను నియమించాలని మధు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సతీష్, మహేష్, వినయ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రమ్మకు కోదండరాం నివాళి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళా పోరాటాలు అగ్రస్థానంలో నిలిచి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటుపడిన ఐద్వా మహబూబా పట్టణ అధ్యక్షురాలు సుర్ణపు సావిత్రమ్మ చిత్రపటానికి తెలంగాణ టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ కోదండరాం పూలమాలవేసి నివాళులర్పించారు. గురువారం మహబూబాబాద్ లో కోదండరాం ఆధ్వర్యంలో నాయకులు సుర్ణపు సోమయ్యను కలిసి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్, బైరి రమేష్, డోలి సత్యనారాయణ, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పరామర్శించి సంతాపం తెలిపారు.

ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలి

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాన్ల ఝాన్సీరెడ్డి అన్నారు. గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని 16వ వార్డులో బాల వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. స్థానిక కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కౌన్సిలర్లు బియ్యాల మాధవి అనిల్, దొంగరి రేవతి శంకర్ పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం : కాంగ్రెస్

నవతెలంగాణ -మరిపెడ

అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని జిల్లా కాంగ్రెస్ నేతలు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘు వీరారెడ్డి అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక బోడ అమ తండాలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు. ఆయన పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. మరిపెడ మాజీ సర్పంచ్ పానుగోత్ రామ్ లాల్, మాజీ ఎంపీటీసీ కేలోత్ వస్రం, కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకులు బోడ రవి, గండి వీరభద్రం, అలవాల శ్రీనివాస్, బోడ బాలు, రామోజీ, తదితరులు పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్ మరమ్మతుల కోసం వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ క్రీడా మైదానం లో భారీ వర్షాల మూలంగా ధ్వంసమైన వాకింగ్ ట్రాక్ మరమ్మతు చేయించాలని ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల బిందెల మల్లయ్య ఆకుల శంబయ్య కోరారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. మహబూబాబాద్ పట్టణంలో ఉదయం సాయంత్రం వాకింగ్ కోసం జూనియర్ కళాశాల క్రీడామైదానానికి వస్తారని భారీ అన్నారు. వర్షాల వల్ల వాకింగ్ ట్రాక్ అధ్వానంగా ఉన్నదని అన్నారు. అంతా బురదమయంగా మారిందని, వెంటనే మరమ్మతు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోనగిరి రవీంద్ర గుప్తా, సాదు మైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మహా అన్నదానం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

పట్టణంలోని పాల కేంద్రం వద్ద శ్రీకష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం బసనబోయిన మల్లమ్మ-మల్లయ్య, బసనబోయిన సునీత-రాజ్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 800 మందికి అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బసనబోయిన వినోద,బోజ్య తండ మాజీ సర్పంచ్ మాలోత్ కాలునాయక్, స్థానికులు జాటోత్ స్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండలాలకు బియ్యం అందజేత

నవతెలంగాణ-గార్ల

గణేష్ ని నవరాత్రులను పురస్కరించుకొని మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన 28 వినాయకుడి మండపాల నిర్వహకులకు అన్నదానం చేసేందుకు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్ - భారతీ దంపతులు ఒక్కొక్క మండపానికి 50 కిలోల చొప్పున బియ్యాన్ని అందజేశారు. ఆయా మండ పాలలో ప్రత్యేక పూజలు చేశారు. బియ్యం వితరణ చేసిన లక్ష్మణ్ నాయక్ దంపతులకు మండపాల నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, బిఆర్ ఎస్ నాయకులు పానుగంటి రాధాకష్ణ, మీగడ శ్రీనివాస్, గణేష్, సాయి, రవీందర్ తదితరులు ఉన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని బీసీ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం మండప ప్రాంగణంలో గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా అన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాటి యాకూబ్ రెడ్డి, మైబు రెడ్డి, రవీందర్ రెడ్డి, నరసింహారెడ్డి, దేవేందర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అనుమల కష్ణ రెడ్డి, బుర్ర సారయ్య, జంపయ్య, ఉప్పలయ్య సుధాకర్, రమేష్, సారయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని టిక్యతండాకు చెందిన శతాధిక వద్ధురాలు బానోత్ కమలమ్మ గురువారం మృతిచెందింది. వృద్ధురాలి మృతదేహానికి బీఆర్ఎస్ నా యకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పార్టీ నాయకులతో కలిసి పరామర్శిం చారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని చెప్పా రు. కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామ చంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, మాజీ సర్పంచ్ భీమా నాయక్, నాయకులు జాటోత్ శ్రీను, జాటోత్ రవి, బానోత్ రాములు, కిషన్, గోపి, తదితరులు పాల్గొన్నారు.